KR TV

మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 సంచిక 150 | బుధవారం 30 ఏప్రిల్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 వెల: 3 రూ/-

# నేడు పదో తరగతి ఫలితాలు విడుదల



తెలంగాణ పదో తరగతి ఫలితాలు నేడు విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ సారి కొత్తగా మార్కులతో పాటు సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్ ప్రకటించనున్నారు. ఆ విధంగానే మార్క్స్ మెమోలు జారీ కానున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగిన పది పరీక్షలకు 5 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు.

ఇక నుంచి పదో తరగతి మెమోల్లో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లు ఇవ్వనున్నారు. జీపీఏ అనేది తీసివేయనున్నారు. మార్కుల మెమోలపై సబ్జెక్టులవారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడు పొందుపరచనున్నారు.

2 లో

# తెలంగాణకు కాంగ్రెస్ పార్టీనే శాశ్వత విలన్ : జగదీష్ రెడ్డి

ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. సభకు హాజరైన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ, సీఎం కేసీఆర్ ప్రసంగం రాష్ట్ర ప్రజలను ఆలోచించేలా ఉందని అన్నారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. సభలో కేసీఆర్ రేవంత్ పేరును ప్రస్తావించకపోవడంపై సీఎం రేవంత్ బాధపడుతున్నారని ఎద్దేవా చేశారు. "ఇప్పటికీ మీ మంత్రులు, ఎమ్మెల్యేలు నిన్ను గుర్తుపెట్టుకోవడం లేదు" అంటూ సెటైర్లు వేశారు.



2 లో

## ఎన్డీఎస్ఏను కించపరిచేలా బీఆర్ఎస్ పెద్దలు మాట్లాడం సరికాదు..



*ఎన్డీఎస్ఏ నివేదికపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన ఘటనపై ఒక బాధ్యత గల పౌరునిగా మాట్లాడుతున్న.. గత ప్రభుత్వ కక్కుర్తి వల్ల చాలా నష్టం జరిగింది.. కాళేశ్వరం ప్రాజెక్టుపై నిరంతరం అసత్యాలు, అబద్ధాలు ప్రచారం చేసుకున్నారు.. తుమ్మిడిహెట్టి దగ్గర 16 లక్షల ఎకరాల ఆయకట్టుకు రూ. 38 వేల కోట్లతో నాటి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.. కొంత పని కూడా పురోగతిలోకి వచ్చింది.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాణహిత చేవెళ్లకు జాతీయ హోదా ఇవ్వాలంటూ కేంద్రానికి లేఖ రాశారు.. బిఆర్ఎస్ ప్రాజెక్టు రిఇంజనీరింగ్, రిడిజైన్ చేశారు..*

2 లో

# ఐక్యత చాటాల్సిన సమయమిది

## మోదీకి ఖర్గే, రాహుల్ లేఖ



పహల్గాం దాడి నేపథ్యంతో ప్రత్యేక పార్లమెంట్ సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే.. ఇటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు వేర్వేరు ఈ ఇద్దరూ ప్రధాని నరేంద్ర మోదీ కి లేఖలు రాశారు.

2025 ఏప్రిల్ 22న పహల్గాం ఘటన లో అమాయక పౌరులపై జరిగిన క్రూరమైన ఉగ్రవాద దాడి జరిగింది. ఈ తరుణంలో ఐక్యత, సంఘీభావం తెలపాల్సిన అవసరం ఉంది. అందుకే పార్లమెంట్ ఉభయ సభలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయించండి. తద్వారా ఉగ్రవాదాన్ని ఎదుర్కోవాలనే మన సమిష్టి సంకల్పానికి ఇది శక్తివంతమైన ప్రదర్శన అవుతుంది అని ఖర్గే తన లేఖలో ప్రస్తావించారు.

ఇక తన లేఖలో రాహుల్ గాంధీ.. ప్రియమైన ప్రధానిగారూ.. పహల్గాం ఉగ్రదాడితో ప్రతీ భారతీయుడు రగిలిపోతున్నాడు. ఇలాంటి క్లిష్టతరుణంలో ఉగ్రవాదానికి మనమెంత వ్యతిరేకమో చాటిచెప్పాల్సిన అవసరం ఉంది. ఐక్యత ప్రదర్శించాలని ప్రతిపక్షాలు కోరుకుంటున్నాయి.

# అంత ప్రేమ ఉంటే పాకిస్తాన్‌కే వెళ్లిపోండి..



### కాంగ్రెస్ నేతలపై డిప్యూటీ సీఎం పవన్ ఫైర్..

పహల్గామ్ ఉగ్రదాడిపై స్పందించిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో పుట్టి, దేశంలో ఉండే కొందరు పాకిస్తాన్‌కు మద్దతుగా మాట్లాడటం సరికాదన్నారు. అలాంటి వాళ్లు పాకిస్తాన్‌ను ప్రేమిస్తే అక్కడికే వెళ్లిపోవాలన్నారు.

మంగళవారం జరిగిన కార్యక్రమంలో జనసేన పార్టీ అమరులకు నివాళులర్పించింది. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ, ఉగ్రవాదంపై దేశం మొత్తం ఒకేలా స్పందించాలి అని అన్నారు. కశ్మీర్ భారత్‌లో భాగమే అని స్పష్టం చేశారు. ఓట్లు, సీట్లు కోసం పాకిస్తాన్‌కు అనుకూలంగా మాట్లాడటం తగదు అని ఆయన అన్నారు.

కొంతమంది కాంగ్రెస్ నేతలు సెక్యులరిజం పేరుతో పాక్‌కు అనుకూలంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు.

2 లో

# మిస్ వరల్డ్ ఏర్పాట్లపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష..

## అధికారులకు కీలక ఆదేశాలు




తెలంగాణలో మిస్ వరల్డ్ 2025 పోటీలు అట్టహాసంగా జరిపేందుకు సీఎం రేవంత్ సర్కార్ రెడీ అవుతోంది. మరికొన్ని రోజుల్లో ప్రారంభం కాబోతున్న ఈ పోటీలకు ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఈ నేపథ్యంలో మిస్ వరల్డ్ ఏర్పాట్లపై సీఎం రేవంత్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మిస్ వరల్డ్ -2025 కి సంబంధించి ఏర్పాట్ల వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మే 10న మిస్ వరల్డ్-2025 పోటీలు ప్రారంభం కానున్నాయి.

మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొనేందుకు వస్తున్న పార్టిసిపెంట్స్ కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఎయిర్ పోర్టు, అతిథులు బస చేసే హోటల్, కార్యక్రమాలు జరిగే చోట కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. తెలంగాణలో చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ తెలిపారు. విభాగాలవారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని సీఎం సూచించారు. నగరంలో పెండింగ్ లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మిస్ వరల్డ్-2025 ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించి పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు.

# అల్లూరీ ఏజెన్సీలో ఎన్‌కౌంటర్..

## మావోయిస్టులు, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు



2 లో

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నక్సలైట్ల ను పూర్తిగా అంతమొందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుంది. ఈ మేరకు డెడ్ లైన్ పెట్టుకొని మరి నక్సలైట్లపై ఉక్కుపాదం మోపుతోంది. ఇందులో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లో ఆపరేషన్ కాగర్ పేరుతో కర్రిగుట్టలను చుట్టుముట్టిన భద్రతా దళాలు .. మావోయిస్టుల కోసం గాలిస్తున్నారు. ఎనిమిది రోజులుగా కర్రి గుట్టల్లో ఈ ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. ప్రస్తుతం భద్రతా బలగాలు పూజారి కాంకేర్ అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్నారు. మొత్తం 25 వేల మంది భద్రతా బలగాలను కేంద్రం మోహరించి ఈ గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. అయితే కూంబింగ్ లో భాగంగా మంగళవారం ఉదయం.. అల్లూరి ఏజెన్సీలో పోలీసులకు మవోయిస్టులు కంట పడ్డారు. దీంతో అప్రమత్తమైన బలగాలు.. వారిపై కాల్పులు జరిపగా.. మావోయిస్టులు, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి.

## ఆపరేషన్ కగార్‌తో ఆదివాసీలు తీవ్ర భయాందోళనలో ఉన్నారు..



ఆదివాసీల ప్రయోజనాల దృష్టిలో ఆపరేషన్ కగార్ ను తక్షణం నిలిపివేయాలి అని డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలి.. తెలంగాణ- ఛత్తీస్ ఘడ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలి అన్నారు. మధ్య భారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయి.. అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులుంటాయి..

2 లో

## ఆపరేషన్ కగార్ తో దేశ పౌరులను పిట్టల్ని కాల్చినట్టు కాల్చి చంపుతున్నారు..



ఆపరేషన్ కగార్ తో దేశ పౌరులను పిట్టల్ని కాల్చి నట్టుగా కాల్చి చంపుతున్నారు.. కేంద్ర ప్రభుత్వం ఫాసిస్ట్ విధానాలు మార్చుకోవాలి.. సాయుధ పోరాట కాలంలో కూడా ఇంత దాష్టీకం జరగలేదు.. ఫాసిస్ట్ పన్నాగంతో మోడీ, షా లు ముందుకు వెళ్తున్నారు.. ఛత్తీస్ ఘడ్, తెలంగాణ, కేంద్ర బలగాలు కలిసి ఆపరేషన్ చేస్తున్నారు.. దోపిడీలు చేస్తున్నారా, అవినీతి చేస్తున్నారా..?

2 లో


## నేటిమాట

నిజం కూడా నిరంతరం ప్రచారంలో వుండాలి లేకుంటే నిజం అబద్ధంగా మారుతుంది. రాష్ట్రాన్ని, దేశాన్నే గాదు ప్రపంచాన్ని సైతం ప్రమాదంలోకి నెడుతుంది!



- డా.బి.ఆర్.అంబేద్కర్

## తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన ముగ్గురు ఐపీఎస్‌లు



భూదాన్ భూముల వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకున్నది. ముగ్గురు కీలక ఐపీఎస్ అధికారులు మంగళవారం తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. 27 మంది అధికారులకు చెందిన భూములను నిషేధిత జాబితాలో పెట్టాలని మొన్న సింగిల్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా సింగిల్ బెంచ్ తీర్పుపై ముగ్గురు ఐపీఎస్ అధికారులు మహేశ్ భగవత్ , స్వాతిలక్రా , సౌమ్యామిశ్రా లు హైకోర్టులో అప్పీలు దాఖలు చేశారు. ఇదిలా ఉండగా.. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని నాగారంలోని 181, 182 సర్వే నెంబర్‌లో సుమారు 103 ఎకరాల భూదాన్ భూమి ఉన్న విషయం తెలిసిందే.

2 లో

# 'కాళేశ్వరం' కమిషన్ గడువు పెంపు



కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాల్లో జరిగిన అవకతవకలపై న్యాయవిచారణ చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును తెలంగాణ ప్రభుత్వం మరోసారి పొడిగించింది. ప్రస్తుత గడువు ఈ నెలాఖరుతో ముగియనుంది. దీంతో ఈ ఏడాది మే 31 వరకు గడువు పెంచుతూ ఇవాళ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 100రోజుల్లో విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని తొలుత 2024 మార్చి లో రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ను ఏర్పాటు చేసింది.

2 లో

# వైఎస్ వివేకా హత్య కేసులో బెంచ్‌ను మారుస్తామన్న సుప్రీం కోర్టు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెను సంచలనంగా మారిన వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు లో సుప్రీం కోర్టు లో విచారణకు ముందు కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నింధితులుగా ఉన్న శివశంకర్ సహా పలువురి బెయిల్ రద్దు చేయాలని వైఎస్ సునీత పిటిషన్ సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ పై జూలై 21 నుంచి మొదలయ్యే వారంలో సుప్రీంలో విచారణ జరగనుంది. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ అఫిడవిట్‌పై మూడు వారాల్లో.. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు సుప్రీం ఆదేశాలు జారీ చేసింది.

2 లో

## ఆపరేషన్ కగార్ తో దేశ పౌరులను పిట్టల్ని కాల్చినట్టు కాల్చి చంపుతున్నారు..

ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం పౌరుల ప్రాణాలు తీస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనం నేని సాంభశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. " ఆపరేషన్ కగార్ తో దేశ పౌరులను పిట్టల్ని కాల్చి నట్టుగా కాల్చి చంపుతున్నారు.. కేంద్ర ప్రభుత్వం ఫాసిస్ట్ విధానాలు మార్చుకోవాలి.. సాయుధ పోరాట కాలంలో కూడా ఇంత దాష్టీకం జరగలేదు..

ఫాసిస్ట్ పన్నాగంతో మోడీ, షా లు ముందుకు వెళ్తున్నారు.. ఛత్తీస్ ఘడ్, తెలంగాణ, కేంద్ర బలగాలు కలిసి ఆపరేషన్ చేస్తున్నారు.. దోపిడీలు చేస్తున్నారా, అవినీతి చేస్తున్నారా..? అడవుల్లో ఉన్న వనరులను దోచుకుంటున్నారా? కార్పొరేట్ శక్తులకు ఎదురు నిలవడం నేరం అవుతుందా..? ఏం తప్పు చేశారని వరవరరావు, సాయిబాబా లాంటి వారిని అరెస్ట్ చేశారు.. మోదీని వరవర రావు హత్య చేస్తారా..? మావోయిస్టులు కాదు అన్ని కమ్యూనిస్టు పార్టీలు మా చుట్టాలే..

చంపే హక్కు ఎవరిచ్చారు..? చర్చలకు వస్తామంటే కూడా చంపడం సరైనా విధానం కాదు.. చర్చలకు రావద్దా..? దేశంలో ముస్లింలు ఉండొద్దు, కమ్యూనిస్టులు ఉండొద్దు, ప్రశ్నించే వారు ఉండొద్దు అనే సిద్ధాంతం బీజేపీది.. ఎవరు దుర్మార్గులు ? గోద్రా అల్లర్లో జైలుకు వెళ్ళి వచ్చిన అమిత్ షా దుర్మార్గుడా..? లేక ప్రజల పక్షాన పోరాటాలు చేస్తున్న కమ్యూనిస్టులా..? కేంద్ర ప్రభుత్వం వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి.. ఈ అంశాన్ని న్యాయస్థానాలు సుమోటోగా తీసుకోవాలి.. కేంద్ర బలగాలు సృష్టిస్తున్న ధమనఖాండను వెనక్కు తీసుకునే విధంగా న్యాయస్థానాలు ఆలోచన చేయాలి.. మా సింగిల్ ఎజెండా ఒక్కటే మావోయిస్టులను శాంతి చర్చలకు పిలవాలి' అని కూనంనేని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆపరేషన్ కగార్‌తో ఆదివాసీలు తీవ్ర భయాందోళనలో ఉన్నారు..

: ప్రజాభవన్ లో మంత్రి సీతక్కతో భారత్ బచావో సంస్థ ప్రతినిధులు గాదె ఇన్నయ్య, డాక్టర్ MF గోపీనాథ్, జంజర్ల రమేష్ బాబు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆపరేషన్ కగార్ ను నిలిపివేసేలా తన వంతు ప్రయత్నం చేయాలని మంత్రి సీతక్కను ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ– ఛత్తీస్ ఘడ్ సరిహద్దులోని కర్రెగుటల్లో నెలకొన్న ఉద్రిక్త వాతావరణాన్ని నిలువరించేలా చొరవ చూపాలని మంత్రి సీతక్కను కోరారు. వేల సంఖ్యలో కేంద్ర బలగాలు కర్రెగుట్ట ప్రాంతాల్లో సంచరిస్తుండటంతో.. ఆదివాసీలు భయాందోళనకు గురవుతున్నారని మంత్రికి తెలిపారు ప్రతినిధులు. తక్షణమే ఆపరేషన్ కగారును నిలిపివేయకపోతే పెద్ద ఎత్తున ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

ఇక, ఆపరేషన్ కగార్ పై మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఆదివాసీల ప్రయోజనాల దృష్టిలో ఆపరేషన్ కగార్ ను తక్షణం నిలిపివేయాలి అని డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యం గా ఉండాలి.. తెలంగాణ– ఛత్తీస్ ఘడ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలి అన్నారు. మధ్య భారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయి.. అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులుంటాయి.. ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయి.. అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలి అని సీతక్క పేర్కొన్నారు.

అయితే, ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలి.. బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలనీ ఆదివాసి బిడ్డగా కోరుకుంటున్నాను అని మంత్రి సీతక్క తెలిపారు. ఆదివాసీల హక్కులను ఎవరూ కాలరాయవద్దని డిమాండ్ చేసింది. ఆ జాతి బిడ్డగా ఆదివాసులకు అండగా నిలుస్తాను.. ఆపరేషన్ కగార్ తో ఆదివాసీలు తీవ్రభయాందోళనతో ఉన్నారు.. మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలి అని కోరారు. రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపుతాయన్నారు.

## నేడు పదో తరగతి ఫలితాలు విడుదల

తెలంగాణ పదో తరగతి ఫలితాలు నేడు విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ సారి కొత్తగా మార్కులతో పాటు సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్ ప్రకటించనున్నారు. ఆ విధంగానే మార్క్స్ మెమోలు జారీ కానున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగిన పది పరీక్షలకు 5 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇక నుంచి పదో తరగతి మెమోల్లో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లు ఇవ్వనున్నారు. జీపీఏ అనేది తీసివేయనున్నారు. మార్కుల మెమోలపై సబ్జెక్టులవారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడు పొందుపరచనున్నారు. చివరగా విద్యార్థి పాసయ్యారా? ఫెయిల్ అయ్యారా? అనేది వివరంగా ఇస్తారు. ఇంకా బోధనేతర కార్యక్రమాల(కో కరిక్యులర్ యాక్టివిటీస్)లో స్టూడెంట్స్‌కు గ్రేడ్లు ఇస్తారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీస్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రిస్తారు.

## అల్లూరీ ఏజెన్సీలో ఎన్‌కౌంటర్.. మావోయిస్టులు, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు

మొదటి పేజీ తరువాయి

కాకుల మామిడి, కంటారం వంటి రెండు ప్రాంతాల్లో ఈ ఎదురుకాల్పులు జరిగ్గా.. మావోయిస్టు నేతలు బలగాల నుంచి తృటిలో తప్పించుకొని పారిపోయినట్లు సమాచారం అందుతుంది. దీంతో బలగాలు మావోయిస్టుల కోసం అడవిని జల్లెడ పడుతున్నారు. కాగా మావోయిస్టు అగ్ర నేతలు ఉన్నారనే పక్కా సమాచారంతో ఈ ఆపరేషన్ కగార్ చేపట్టిన బలగాలకు అడుగడుగునా అడ్డంకులు ఎదురవుతున్నాయి. తీవ్ర ఎండతాపం కారణంగా బలగాలు ముందుకు కదలలేక పోతున్నట్లు తెలుస్తుంది. అలాగే అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ట్రాప్‌లను, ఐఈడీ బాంబులను ఏర్పాటు చేశారు. దీంతో వాటిని గుర్తించి నిర్వీర్యం చేసుకుంటూ బలగాలు ముందుకు సాగుతున్నాయి. ఇప్పటి వరకు 130కి పైగా ఐఈడీ బాంబులను బలగాలు గుర్తించి నిర్వీర్యం చేశారు.

## అంత ప్రేమ ఉంటే పాకిస్తాన్‌కే వెళ్లిపోండి..

పహల్గామ్ ఉగ్రదాడిపై స్పందించిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో పుట్టి, దేశంలో ఉండే కొందరు పాకిస్తాన్‌కు మద్దతుగా మాట్లాడటం సరికాదన్నారు. అలాంటి వాళ్లు పాకిస్తాన్‌ను ప్రేమిస్తే అక్కడికే వెళ్లిపోవాలన్నారు.
మంగళవారం జరిగిన కార్యక్రమంలో జనసేన పార్టీ అమరులకు నివాళులర్పించింది. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ, ఉగ్రవాదంపై దేశం మొత్తం ఒకేలా స్పందించాలి అని అన్నారు. కశ్మీర్ భారత్‌లో భాగమే అని స్పష్టం చేశారు. ఓట్లు, సీట్లు కోసం పాకిస్తాన్‌కు అనుకూలంగా మాట్లాడటం తగదు అని ఆయన అన్నారు.
కొంతమంది కాంగ్రెస్ నేతలు సెక్యులరిజం పేరుతో పాక్‌కు అనుకూలంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. “మతం పేరుతో 26 మంది చంపినా కొందరు మౌనంగా ఉండటం లేదా దానికి మద్దతుగా మాట్లాడటం అనర్థకరం. అతి మంచితనం చూపిస్తే ఉగ్రవాదులు ఇంటికొచ్చి కాల్చేస్తారు” అని హెచ్చరించారు.
పాకిస్తాన్‌తో యుద్ధం రావచ్చు, రాకపోవచ్చు, కానీ ప్రతి భారతీయుడు ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు.
ఉగ్రదాడిలో మరణించిన మధుసూదన్ కుటుంబానికి జనసేన రూ.50 లక్షల ఆర్థిక సాయం అందించనున్నట్లు పవన్ ప్రకటించారు. ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, మధుసూదన్ పిల్లల భవిష్యత్తుకు అవసరమైన అన్ని విధాలా సహాయపడతామని తెలిపారు.
ఇలాంటి ఘటనలు ఎప్పటికీ మిగిలిపోయే బాధను కలిగిస్తాయంటూ ఆయన భావోద్వేగంగా మాట్లాడారు.

## వైఎస్ వివేకా హత్య కేసులో బెంచ్‌ను మారుస్తామన్న సుప్రీం కోర్టు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెను సంచలనంగా మారిన వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు లో సుప్రీం కోర్టు లో విచారణకు ముందు కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నింధితులుగా ఉన్న శివశంకర్ సహా పలువురి బెయిల్ రద్దు చేయాలని వైఎస్ సునీత పిటిషన్ సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ పై జూలై 21 నుంచి మొదలయ్యే వారంలో సుప్రీంలో విచారణ జరగనుంది. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ అఫిడవిట్‌పై మూడు వారాల్లో.. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు సుప్రీం ఆదేశాలు జారీ చేసింది.

అలాగే ఈ కేసు విచారించే బెంచ్‌ను మారుస్తామని పిటీషనర్‌కు సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. కాగా 2019 మార్చి 15న వైఎస్ వివేకానందరెడ్డి పులివెందుల లోని తన నివాసంలో దారుణంగా హత్య చేశారు. ప్రారంభంలో ఈ హత్యను గుండెపోటు అని ప్రచారం చేయబడినప్పటికీ, పోస్ట్‌మార్టం నివేదికలో శరీరంపై గొడ్డలితో చేసిన ఏడు గాయాలు ఉన్నట్లు తేలింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. కీలక సాక్షాధారాలతో సాక్షుల ను నాటి పోలీస్ అధికారులు గుర్తించారు.

## 'కాళేశ్వరం' కమిషన్ గడువు పెంపు

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాల్లో జరిగిన అవకతవకలపై న్యాయవిచారణ చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును తెలంగాణ ప్రభుత్వం మరోసారి పొడిగించింది. ప్రస్తుత గడువు ఈ నెలాఖరుతో ముగియనుంది. దీంతో ఈ ఏడాది మే 31 వరకు గడువు పెంచుతూ ఇవాళ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 100రోజుల్లో విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని తొలుత 2024 మార్చి లో రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ను ఏర్పాటు చేసింది. ఆ తర్వాత ఆయా కారణాలతో విచారణ కంటిన్యూ అవుతూ ఉంది. ఇప్పటికే పలు సందర్భాల్లో గడవు పొడిగించిన ప్రభుత్వం తాజాగా మరోసారి పెంచింది. ప్రస్తుతం విచారణ కీలక దశకు చేరుకుంది. దాదాపు 90 శాతం నివేదిక సైతం కమిషన్ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. తుది దశ విచారణలో భాగంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని కొంతమంది పెద్ద నాయకులను కూడా పిలిచే అవకాశముందని తెలుస్తోంది.

## తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన ముగ్గురు ఐపీఎస్‌లు

భూదాన్ భూముల వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకున్నది. ముగ్గురు కీలక ఐపీఎస్ అధికారులు మంగళవారం తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. 27 మంది అధికారులకు చెందిన భూములను నిషేధిత జాబితాలో పెట్టాలని మొన్న సింగిల్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా సింగిల్ బెంచ్ తీర్పుపై ముగ్గురు ఐపీఎస్ అధికారులు మహేశ్ భగవత్ , స్వాతిలక్రా , సౌమ్యామిశ్రా లు హైకోర్టులో అప్పీలు దాఖలు చేశారు. ఇదిలా ఉండగా.. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని నాగారంలోని 181, 182 సర్వే నెంబర్‌లో సుమారు 103 ఎకరాల భూదాన్ భూమి ఉన్న విషయం తెలిసిందే.

అయితే ఈ భూమిపై గత కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. ఇందులో అక్రమాలు జరిగాయని ఓ వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రతివాదులుగా ప్రభుత్వంతోపాటు పలువురు ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, వారి భార్యలు, పిల్లలను ప్రతివాదులుగా చేర్చారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. విచారణ అనంతరం ప్రభుత్వం, సీబీఐ, ఈడీతోపాటు ప్రతివాదులకు నోటీసులు జారీ చేశారు. అయితే తాజాగా ముగ్గురు ఐపీఎస్‌లు హైకోర్టును ఆశ్రయించడం హాట్ టాపిక్‌గా మారింది. మరోవైపు ఈ అంశంలో పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. ప్రస్తుతం ఈడీ అధికారులు సైతం దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## తెలంగాణకు కాంగ్రెస్ పార్టీనే శాశ్వత విలన్ : జగదీష్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ చరిత్రలో కాంగ్రెస్ 'విలన్'గా నిలుస్తుంది
తెలంగాణను ఆంధ్రాలో విలీనం చేసింది కాంగ్రెస్ పార్టీనే అని, రాష్ట్ర ఆత్మగౌరవం కోసం పోరాడిన వారిని నక్సలైట్లుగా ముద్రవేసి కాల్చి చంపిందని జగదీష్ రెడ్డి విమర్శించారు. 2004లో చంద్రబాబు చేతిలో తీవ్రంగా నష్టపోయిన కాంగ్రెస్ పార్టీ, టీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకుని తెలంగాణకు మద్దతు ఇచ్చినట్టు నటించిందని గుర్తు చేశారు.
ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపిన బీఆర్ఎస్ నేత
తెలంగాణలో గడచిన 16 నెలల్లో సమైక్యాంధ్ర కాలంలో ఉన్న అనిశ్చిత పరిస్థితులు తిరిగి వచ్చాయని పేర్కొన్నారు. “గురుకుల పాఠశాలల్లో ఒక్క సంవత్సరంలో 90 మంది విద్యార్థులు చనిపోవడం విచారకరం,” అని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందిస్తూ, “ధాన్యం ఎంత కొనుగోలు చేశారు? ఎంత బోనస్ ఇచ్చారు? ప్రజలకు స్పష్టత ఇవ్వాలి. లేదంటే ప్రజలు మీపై వ్యతిరేకంగా తిరుగుతారు” అని హెచ్చరించారు.
రాహుల్ పర్యటన, రుణమాఫీ అంశాలపై విమర్శలు
తెలంగాణలో రాహుల్ గాంధీ పర్యటన ప్రజలలో ఆసక్తి కలిగించలేదని, కాంగ్రెస్ నాయకుల పర్యటనలు పబ్లిక్ రెస్పాన్స్ లేకుండానే జరిగిపోయాయని పేర్కొన్నారు. కేసీఆర్పై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ నేతలు, అసెంబ్లీలో గళమెత్తలేక పోతున్నారని పేర్కొన్నారు.
రైతు రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని మండిపడ్డారు. “రుణమాఫీ పేరుతో 41 వేల కోట్లు ప్రకటించి, 21 వేల కోట్లకే పరిమితమయ్యారు. అయినా పూర్తి చేశామనే విధంగా ప్రచారం చేస్తున్నారు” అని విమర్శించారు. బీఆర్ఎస్ బహిరంగ సభ చూసి కాంగ్రెస్ నేతలు అసహనం వ్యక్తం చేస్తున్నారని, ప్రజల మద్దతుతో బీఆర్ఎస్ మళ్లీ బలంగా ఎదుగుతుందని తెలిపారు.

## ఐక్యత చాటాల్సిన సమయమిది .. మోదీకి ఖర్గే, రాహుల్ లేఖ

పహల్గాం దాడి నేపథ్యంతో ప్రత్యేక పార్లమెంట్ సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే.. ఇటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు వేర్వేరు ఈ ఇద్దరూ ప్రధాని నరేంద్ర మోదీ కి లేఖలు రాశారు.
2025 ఏప్రిల్ 22న పహల్గాం ఘటన లో అమాయక పౌరులపై జరిగిన క్రూరమైన ఉగ్రవాద దాడి జరిగింది. ఈ తరుణంలో ఐక్యత, సంఘీభావం తెలపాల్సిన అవసరం ఉంది. అందుకే పార్లమెంట్ ఉభయ సభలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయించండి. తద్వారా ఉగ్రవాదాన్ని ఎదుర్కోవాలనే మన సమిష్టి సంకల్పానికి ఇది శక్తివంతమైన ప్రదర్శన అవుతుంది అని ఖర్గే తన లేఖలో ప్రస్తావించారు.
ఇక తన లేఖలో రాహుల్ గాంధీ.. ప్రియమైన ప్రధానిగారూ.. పహల్గాం ఉగ్రదాడితో ప్రతీ భారతీయుడు రగిలిపోతున్నాడు. ఇలాంటి క్లిష్టతరుణంలో ఉగ్రవాదానికి మనమెంత వ్యతిరేకమో చాటిచెప్పాల్సిన అవసరం ఉంది. ఐక్యత ప్రదర్శించాలని ప్రతిపక్షాలు కోరుకుంటున్నాయి. అది పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల మాత్రమే సాధ్యపడుతుందని ప్రతిపక్షంగా మేం భావిస్తున్నాం. ఇక్కడే ప్రజాప్రతినిధులు తమ ఐక్యతను, దృఢ సంకల్పాన్ని ప్రదర్శించగలరు. కాబట్టి వీలైనంత త్వరగా సమావేశం నిర్వహిస్తారని ఆశిస్తున్నాం అని రాహుల్ గాంధీ రాశారు.
ఇదిలా ఉంటే.. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 31 నుంచి ఏప్రిల్ 4వ తేదీల మధ్య రెండు దఫాలుగా జరిగాయి. ఇక తరువాత జులైలో వర్షాకాల సమావేశాలు జరగాల్సి ఉంది. ఈ తరుణంలో ప్రతిపక్ష విజ్ఞప్తికి కేంద్రం ఎలా స్పందిస్తుందో చూడాలి.
పహల్గాం దాడి తర్వాత జరిగిన అఖిలపక్ష సమావేశంలో.. విపక్షాలన్నీ కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నా మద్దతుగా నిలుస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే.

## ఎన్డీఎస్ఏను కించపరిచేలా బీఆర్ఎస్ పెద్దలు మాట్లాడం సరికాదు..



ఎన్‌డీఎస్ఏ నివేదికపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన ఘటనపై ఒక భాధ్యత గల పౌరునిగా మాట్లాడుతున్న.. గత ప్రభుత్వ కక్కుర్తి వల్ల చాలా నష్టం జరిగింది.. కాళేశ్వరం ప్రాజెక్టుపై నిరంతరం అసత్యాలు, అబద్ధాలు ప్రచారం చేసుకున్నారు.. తుమ్మిడిహెట్టి దగ్గర 16 లక్షల ఎకరాల ఆయకట్టుకు రూ. 38 వేల కోట్లతో నాటి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.. కొంత పని కూడా పురోగతిలోకి వచ్చింది.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాణహిత చేవెళ్లకు జాతీయ హోదా ఇవ్వాలంటూ కేంద్రానికి లేఖ రాశారు.. బిఆర్ఎస్ ప్రాజెక్టు రిఇంజనీరింగ్, రిడిజైన్ చేశారు..

తుమ్మిడిహెట్టి దగ్గర రెండు ప్రాజెక్టులు కడతామని, తట్టెడు మట్టిపోయాలేదు.. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ కు నష్టం జరిగింది.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడే బ్యారేజ్ కూలి పోయింది.. కాళేశ్వరం రూ. 85 వేల కోట్లకు అనుమతి తీసుకున్నారు.. ఇరిగేషన్ ప్రాజెక్టులకు లోన్లు ఇవ్వలేదు.. బిఆర్ ఎస్ హయాంలోనే నిర్మాణం జరిగింది, కూలిపోయింది వాళ్ళ హయాంలోనే%% ఎన్డీఎస్ఏ రిపోర్టు ఇచ్చింది వాళ్ళ హయాంలోనే.. ప్రాజెక్టులోని లోపాల కారణంగానే కూలిపోయింది అని రిపోర్టులో స్పష్టం చేశారు.. పార్లమెంట్ లో చేసిన చట్టం ద్వారా ఎన్డీఎస్ఏ ఏర్పడింది.. సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి అనవసర మాటలు మాట్లాడుతున్నారు.. రాష్ట్రం మీద దీని వల్ల లక్షన్నర కోట్ల భారం పడుతుంది..

16 వేల కోట్లు సంవత్సరానికి వడ్డీ కట్టాల్సి వస్తుంది.. తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు ప్రాజెక్టు మార్పే పెద్ద తప్పు. ఎన్డీఎస్ఏను కించపరిచేలా బిఆర్ఎస్ పెద్దలు మాట్లాడం సరికాదు.. పార్లమెంటులో ఎన్డీఎస్ఏ చట్టం చేసినప్పుడు బిఆర్ఎస్ కూడా మద్దతు పలికింది..దేశంలో ని 5700 బ్యారేజ్ లు, ప్రాజెక్టులకు ఏది జరిగిన ఎన్డీఎస్ఏ వెళ్లి పరిశీలించి రిపోర్టు ఇస్తుంది. ఎన్డీఎస్ఏ లో జాతీయ, అంతర్జాతీయ నిపుణులు ఉంటారు. వారే పర్యవేక్షిస్తున్నారు. బిఆర్ఎస్ కంటే ఎన్డీఎస్ఏ కు కొంచెం ఎక్కువ నాలెడ్జ్ ఉందని భావిస్తున్నా.. తుమ్మిడిహెట్టి దగ్గర నీళ్లు లేవని మేడిగడ్డకు మార్చినట్లు పచ్చి అబద్ధాలు చెప్పారు..


వార్ధ దగ్గర కట్టేందుకు ప్రయత్నిస్తే సీడబ్ల్యూసీ ఒప్పుకోలేదు.. ప్రారంభానికి ముందే ప్రాజెక్టులో లోపాలు బయట పడ్డాయి. కానీ బిఆర్ఎస్ వాళ్ళు ఒప్పుకోలేదు.. దీంతో తీవ్ర నష్టం జరిగింది.. ప్రాజెక్టుల్లో 2, 3 టీఎంసీల నీటిని మాత్రమే నిల్వ ఉంచుతారు. కానీ, ప్రాజెక్టుల్లో 14,15 టీఎంసీల నీటిని పబ్లిసిటీ కోసం నీటిని నిల్వ ఉంచారు. ఫోటోలకు ఫోజులు ఇచ్చారు. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్డీఎస్ఏకు లేఖ రాశాము.. ఎన్డీఎస్ఏ రిపోర్టు ఇచ్చిన కమిటీలో చాలా అనుభవం కలిగిన వ్యక్తులు ఉన్నారు.

మేడిగడ్డ బ్యారేజ్ కూలిపోవడంపై 14 నెలలు పరిశీలించి, పరిశోధించి రిపోర్టు ఇచ్చారు.. మేడిగడ్డ లోకేషన్ పెద్ద మిస్టేక్.. అక్టోబర్ 21, 2023న మేడిగడ్డ బ్యారేజ్ కూలింది. అప్పుడు ముఖ్యమంత్రిగా కేసీఆరే ఉన్నారు.. ఎన్డీఎస్ఏ అక్టోబర్ 23న ప్రాజెక్టును పరిశీలించి ఇప్పుడు ఇచ్చిన రిపోర్టునే అప్పుడు ఇచ్చింది.. డ్యామ్ ముందు ఉన్న చెత్తాచెదారంను కూడా ప్రాజెక్టు ప్రారంభోత్సవం రోజు కూడా తొలగించలేదు.. అనేక రంధ్రాలు పడ్డాయి. బేసిక్ ఫౌండేషన్ చాలా వీక్ అయ్యింది” అని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు.

## కేసీఆర్ దుఃఖానికి అసలు కారణం ఏమిటి?: మంత్రి పొంగులేటి ప్రశ్న

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ వరుసగా తన దుఃఖాన్ని వ్యక్తం చేస్తూ వస్తుండగా, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా విమర్శలు గుప్పించారు. ఆయన ప్రశ్నిస్తూ, “పదవి పోయినందుకా? లేక అవినీతి బయటపడుతోందన్న భయానికా దుఃఖం?” అంటూ ఎద్దేవా చేశారు.
కామారెడ్డి జిల్లా షట్ పల్లి, వరంగల్ జిల్లా ఖిలా వరంగల్‌లో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుల్లో పాల్గొన్న మంత్రి, భూభారతి చట్టాన్ని దేశానికి ఆదర్శంగా నిలిచే విధంగా అమలు చేస్తున్నామని తెలిపారు. జూన్ 2 నుంచి ఆగస్టు 15 వరకు రాష్ట్రంలోని అన్ని మండలాల్లో రైతుల భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. గతంలో అధికారులపై నమ్మకం లేక రెవెన్యూ వ్యవస్థను రద్దు చేసిన కేసీఆర్‌కి ఇది పెద్ద బుద్ధి కావాలని పేర్కొన్నారు.
“ధనిక రాష్ట్రాన్ని అప్పుల బాధ్యంలోకి నెట్టిన బీఆర్ఎస్”
బీఆర్ఎస్ పాలనపై మినిస్టర్ పొంగులేటి తీవ్ర విమర్శలు చేస్తూ, రూ. 8.19 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని అప్పుల గాడిలోకి నెట్టారని అన్నారు. పదేళ్ల పాలనలో రెండు పడకగదుల ఇళ్లను ఎన్ని కుటుంబాలకు ఇచ్చారో చెప్పాలన్నారు. నిర్మాణం పూర్తికాని ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసి ప్రజలకు ఇస్తోందన్నారు.
ఇందిరమ్మ ఇంటి పథకంతో పేదలకు బాసట
ఇంకా మాట్లాడుతూ, రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లు నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధమవుతుందని వెల్లడించారు. పేదల ఆవేశం, కన్నీళ్లకు అండగా నిలవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అన్ని వర్గాలను ఆదుకునే దిశగా ఈ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.
“పగటి కలలు కంటున్న బీఆర్ఎస్”
బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని కలలు కంటుండటాన్ని మంత్రి పొంగులేటి తప్పుపట్టారు. “అవి కేవలం పగటి కలలే. ప్రజలు తిరిగి మోసం అవ్వరు” అని స్పష్టం చేశారు.

## పవన్ కళ్యాణ్ పై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నాయకులు పాక్ పై ప్రేమ ఉంటే అక్కడికే వెళ్లండి అంటూ పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై చామల కిరణ్ కుమార్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఎంపీ చామల మాట్లాడుతూ.. ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి 140 సంవత్సరాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రజలు గమనించాలని కోరారు. ప్రజలు ఉప ముఖ్యమంత్రిని చేసినపుడు నాయకుడు అనేవాడు ఆలోచించి మాట్లాడాలన్నారు.
కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ, భారతదేశాన్ని కాపాడే పార్టీ. నరేంద్ర మోడీని ప్రసన్నం చేసుకోవాలి అనుకుంటే, 7 రేస్ కోర్స్(7 రేస్ కోర్స్ రోడ్ లేదా 7 RCR అనేది భారత ప్రధానమంత్రి నివాసం) లో డ్యాన్స్ వేసుకుంటూ కూర్చోవాలి. లేకుంటే రాజకీయాలు మానేసి, రెండు సినిమాలు తీసి నరేంద్ర మోడీని ప్రసన్నం చేసుకోవాలని ఎద్దేవ చేశారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడి మా మనోభావాలు, ప్రజల, కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడవద్దు. మీ నాయకుని లెక్క కుల మతాల మధ్య చిచ్చు పెట్టట్లేదని అన్నారు. నిజంగా నిలదీయాలి అంటే మీ నాయకుడినే నిలదీయాలి.
నలుగురు వచ్చి కాల్చిపోతే మీరు పిట్ట కథలు చెప్పుకుంటూ తిరుగుతున్నారు. పవన్ కళ్యాణ్ అడగవలసింది.. నలుగురు ముష్కరులు 28 మందిని చంపితే వారం రోజుల నుంచి అరెస్టు చేయకుండా ఎవరి వైఫల్యం జరిగిందో అడగాలి. కేంద్ర ప్రభుత్వ వైఫల్యమా? ఇంటెలిజెన్స్ వైఫల్యమా? కాశ్మీర్‌లో 370 పెట్టి ప్రశాంత వాతావరణం తీసుకొచ్చిన అని చెప్పిన నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి

**జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి**

ములుగు జిల్లా ప్రతినిధి,29 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ) :ములుగు జిల్లా కేంద్రం లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ ఈ నెలలో నమోదైన కేసుల వివరాలపై పోలీస్ స్టేషన్ ల వారీగా ఆరా తీసి, కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దొంగతనాలు, ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని, పోగొట్టుకున్న నగదు లేదా వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలి అని ఆదేశించారు. పాత కేసుల దర్యాప్తులో పురోగతిని పరిశీలించి, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.

ప్రస్తుతం వేసవికాలం అయినందున ప్రజలు సెలవులపై వెళ్లే సమయంలో దొంగతనాలు జరిగే ఆస్కారం ఎక్కువగా ఉన్నందున, సురక్షితమైన చర్యలు తీసుకొనే విధంగా ప్రజలలో అవగాహన తీసుకురావాలని సూచించారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటుపై ప్రజలలో అవగాహన తీసుకొని వచ్చి కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచనలు చేశారు.రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు.



ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్, ములుగు డీఎస్పీ రవీందర్ , డిసిఆర్బి డిఎస్పి కిషోర్ కుమార్, ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్, సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్ , సిఐ వెంకటాపురం బి కుమార్, సిఐ పస్రా రవీందర్, ఎస్ఐ వెంకటాపూర్ సతీష్, ఎస్ఐ పస్రా కమలాకర్, ఎస్ఐ తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐ ఏటూర్ నాగారం తాజుద్దీన్, ఎస్ఐ మంగపేట టీవీఆర్ సూరి, ఎస్ఐ వాజేడు రాజ్ కుమార్, ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్, ఎస్సై వెంకటాపురం తిరుపతి, ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్, డిసిఆర్బి ఎస్సై జగదీష్, తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జి ఎస్ ఆర్...!



చిట్యాల,29 ఏప్రిల్ (క్రాంతిన్యూస్) :జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నైనుపాక జడల్ పేట ఒడితల దూతుపల్లి గ్రామాలలో పిఏసిఎస్, ఐకెపి, ఓ డి సి ఎం ఎస్, మ్యాక్స్ సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యేకు గ్రామస్తులు నాయకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ రైతులు ఆరుగాలం పండించిన పంటకు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల కే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్త పడాలని రైతులకు సూచించారు ధాన్యం తీసుకువస్తున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే వివిధ శాఖల అధికారులను ఆదేశించారు కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి చిట్యాలమార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు యూత్ నాయకులు వివిధ శాఖల అధికారులు కార్యకర్తలు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# హుస్నాబాద్ ప్రాంత విద్యార్థిని రాష్ట్రస్థాయిలో ర్యాంక్ సాధించడం అభినందనీయం

**రాధారపు వైష్ణవి ని ప్రత్యేకంగా అభినందించిన మంత్రి పొన్నం ప్రభాకర్**



హుస్నాబాద్,29 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ) :తెలంగాణ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ ఎన్సాన్ పల్లి లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 468/470 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన హుస్నాబాద్ విద్యార్థిని రాధారపు వైష్ణవి నీ , వారి తల్లిదండ్రులను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించి సత్కరించారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ లో రాధారపు వైష్ణవి నివాసానికి వెళ్ళిన మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ రెసిడెన్షియల్ లో చదివి మంచి మార్కులు సాధించిన విద్యార్థిని అభిందనించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ బిడ్డ వైష్ణవి 470 కి 468 మార్కులు సాధించి ఈ ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది ఈ పోటీ ప్రపంచంలో కష్టపడి చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు వైష్ణవి కి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కాంగ్రెస్ నాయకులు ఎండి హసన్ చిత్తారి రవీందర్ అక్కు శ్రీనివాస్ గారి పద్మ మేదరవేణి సీను తదితరులు పాల్గొన్నారు. వైష్ణవి కి ఏ అవసరం ఉన్న ప్రోత్సహించడానికి సిద్ధంగా ఉన్ననని,గురుకులాల్లో చదువుకున్న దాదాపు 150 మంది ప్రతిభ కనబరిచిన ఇంటర్మీడియట్ సన్మానం చేశామన్నారు.ఇలా చేస్తే ఇతర విద్యార్థులకు ఆదర్శంగా తీసుకొని వారు కూడా చదువుల్లో రాణిస్తారన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర సమీక్ష సమావేశం



హుస్నాబాద్,29 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ) :దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర 2025 తేదీ మే 12నుండి జూన్ 12 వరకు జాతర పురస్కరించుకొని పొన్నం ప్రభాకర్ గౌడ్ రాష్ట్ర రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సూచనతో ఆర్డీవో అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. జాతర వేసవి కాలంలో జరుగుతుందన మంచినీరు ఏర్పాటుకు స్థానిక మున్సిపాలిటీ వారు చలివేంద్రం ఏర్పాటు, మరియు శానిటేషన్ సిబ్బందిని ఏర్పాటు చేసి దేవాలయ ప్రాంగణాన్ని పరిశుభ్రం చేయనున్నారు వి ఐ పి దర్శనాల కోసం ప్రత్యేక ఏర్పాటు చేయనున్నారు గత సంవత్సరం జాతర కంటే ఈ సంవత్సరం పోలీస్ శాఖ వారి సిబ్బందిని ఎక్కువగా నియమించనున్నారు విద్యుత్ శాఖ వారు పోల్స్ ఏర్పాటు చేసి లైటింగ్ ఏర్పాటు చేయనున్నారు మరియు రామవరం రోడ్డుకు ఇరువైపులా మోరంపోసి పార్కింగ్ మరియు దుకాణాలు ఏర్పాటుకు చేయనున్నారు మంత్రి సూచనతో పోచమ్మ అమ్మవారి ఆలయం పునర్నిర్మాణం వేగంగా చేయాలని ఆదేశించడం జరిగిందని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఫోన్ ద్వారా సంబంధిత అధికారులకు సూచించడం జరిగిందన్నారు. హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ అలంకరణ తడకలు పందిర్ల నిర్వహణ క్యూ లైన్స్ ఏర్పాటు ఏర్పాటు చేయాలని దేవాలయ ఈవో ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి సహకార బ్యాంకు చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఈవో కిషన్ రావు, ఆర్డీవో రామ్మూర్తి మల్లికార్జున కమిషనర్ జి. రవీందర్ రెడ్డి బి. శశిధర్ రెడ్డి ఎస్సై తోట మహేష్ మాజీ చైర్మన్ పూదరి లక్ష్మీనారాయణ చిత్తారి రవీందర్ పాల్గొన్నారు

# ఆక్సిడెంట్ బాధితునికి పరామర్శ...!

**పదివేల ఆర్థిక సహాయం అందజేత..**
**జయశంకర్,ఫౌండేషన్ చైర్మన్ ఆయిల్ మారుతి..**




చిట్యాల,29 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కూరాకుల వెంకటేష్ మండల కేంద్రంలో మొబైల్ రిపేర్ షాప్ లో పని చేసుకుంటూ అతని భార్య పిల్లల్ని పోషించుకుంటున్నాడు ఇటీవలే బైక్పై వెళ్తుండగా ప్రమాదవశాత్తు కారు ఢీకొనడంతో ఆక్సిడెంట్ కావడంతో అతన్ని వెంటనే హనుమకొండ లోని గార్డెన్ హాస్పిటల్ లో అడ్మిట్ చేశారు వారిది నిరుపేద కుటుంబం కావడంతో అతని వైద్యం కోసం వారి కుటుంబం దాతల సహకారం కోరడంతో విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వెంటనే స్పందించి గార్డెన్ హాస్పిటల్ కి చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు అనంతరం వారికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు బాధితుడు వెంకటేష్ తో మాట్లాడి నీకేం కాదని మనో ధైర్యాన్ని కల్పించారు అనంతరం డాక్టర్లతో మాట్లాడి అతనికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ రేగొండ మండల ఇన్చార్జి ఆకుల ప్రతాప్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డలో అవినీతి జరిగిందని ఎన్డీఎస్ఏ నివేదికలో ఎక్కడా లేదు: హరీశ్‌రావు

హైదరాబాద్ ,29 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదిక మీద నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్ మాట్లాడినవన్నీ అబద్ధాలేనని భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. మేడిగడ్డలో అవినీతి జరిగిందని ఎన్డీఎస్ఏ ఎక్కడా చెప్పలేదన్నారు. రాష్ట్రమంతటా బీఆర్ఎస్ రజతోత్సవ సభ, కేసీఆర్ ప్రసంగంపై చర్చ జరుగుతోందనే అక్కసుతో ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్డీఎస్ఏ ఎన్డీయే ప్రభుత్వ జేబు సంస్థగామారిందని హరీశ్‌రావు ఆక్షేపించారు.



కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదికపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై హరీశ్‌రావు స్పందించారు. ఈ సందర్భంగా పలువురు నేతలతో కలిసి ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. “జాతీయ డ్యామ్ సేఫ్టీ చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతలకు డీపీఆర్ ఉందా? డీపీఆర్ లేకుండానే కొడంగల్ ఎత్తిపోతల పనులు ప్రారంభించారు. పోలవరంలో డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోతే ఎన్డీఎస్ఏ ఎందుకు మాట్లాడలేదు? పోలవరానికి ఎందుకు పోలేదు? ఎందుకు నివేదిక ఇవ్వలేదు? ఎన్డీఎస్ఏ అనేది ఎన్డీయే ప్రభుత్వ జేబు సంస్థగా మారింది. కాంగ్రెస్, భాజపా కుమ్మక్కై రాజకీయాలు చేస్తున్నాయి” అని విమర్శించారు.

# దేవదాసు మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు...!

**వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటా.. శవ పేటికను మోసిన ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్....**



చిట్యాల,29 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని అందుకు తండా గ్రామ కమిటీ అధ్యక్షుడు బోయిని దేవదాస్ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి వారి కుటుంబ సభ్యులకు తీరనిలోటని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు మంగళవారం రోజు చిట్యాల మండలం అందుకు తండా గ్రామంలో దేవదాస్ అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే మృతిని కుటుంబాన్ని పరామర్శించి వారి పార్థివ దేహానికి



పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం దేవదాస్ అంత్యక్రియలు క్రైస్తవ సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించగా అంతక్రియలో ఎమ్మెల్యే స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు అనంతరం దేవదాస్ శవపేటికను ఎమ్మెల్యే కొద్దిసేపు మోశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవదాస్ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి వారి కుటుంబ సభ్యులకు గ్రామస్తులకు తీరని లోటని అన్నారు దేవదాసు కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని దేవదాసు ఇద్దరు పిల్లలను రెసిడెన్సి స్కూల్,లో చేర్పించి వారి ఉన్నత విద్య చదువులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని అందించాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లకొండ కుమార్ స్థానిక కాంగ్రెస్ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## "హసన్‌పర్తి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాలు, శివకళ్యాణం కోసం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజుకి ఆహ్వానం"




హాసన్ పర్తి,29 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):ఈరోజు ఉదయం వర్ధన్నపేట ఎమ్మెల్యే గౌరవ కె.ఆర్ నాగరాజు గారిని వారి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి హసన్పర్తి గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగే ఎల్లమ్మ పండుగ బోనాలు శివ కళ్యాణం కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా రావాలని ఆహ్వాన పత్రాన్ని అందించిన హాసన్ పర్తి గౌడ సంఘం ప్రతినిధులు

సోమవారం రోజు ఉదయం శివ కళ్యాణం మరియు తేదీ:5-05-2025 మంగళవారం రోజు సాయంత్రం బోనాల పండుగ కార్యక్రమాలు జరుగుతాయని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హసన్ పర్తి గౌడ సంఘం ప్రెసిడెంట్ వల్లాల రాజేందర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి వల్లాల గంగాధర్ గౌడ్ కోశాధికారి బొనగాని రఘుపతి గౌడ్ ఉపాధ్యక్షులు వల్లాల అశోక్ గౌడ్ గౌరవ అధ్యక్షులు వల్లాల యాదగిరి గౌడ్ డైరెక్టర్లు గడ్డి (మెరుగు)కుమారస్వామి గౌడ్ మడ్డి శ్రీనివాస్ గౌడ్ వల్లాల శ్రీనివాస్ గౌడ్ బీమా గాని సుమన్ గౌడ్ మరియు హసన్ పర్తి 66 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనగర్తి కిరణ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు వింజమూరు వెంకటేశ్వర్లు పెద్దమ్మ నరసింహారాములు ఆరేల్లి వెంకట స్వామి వల్లాల జగన్ గౌడ్ పై కార్యక్రమానికి వీరు అందరూ హాజరై ఆహ్వానపరిచినారు.

## ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరించిన - ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



చంద్రుగొండ ,29 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ డైరీ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆవిష్కరించారు.ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలలో గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేకంగా గుర్తింపు ఇవ్వాలని వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని. ఇప్పుడిప్పుడే మీడియా రంగం వైపు వస్తున్న ట్రైబల్ జర్నలిస్టులకు ప్రభుత్వం చేయూతని ఇవ్వాలని ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తేజావత్ వెంకటేశ్వర్లు కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో కుంజ వెంకటేష్ ,భానోత్ ప్రసాద్ దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మతులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



హాసన్ పర్తి ,29 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు గారి ఆదేశాల మేరకు రోడ్డు మరమ్మతులను పరిశీలించిన డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

హాసన్ పర్తి మండల ఎమ్మార్వో ఆఫీస్ నుంచి ఎల్లాపూర్ గ్రామం వరకు రోడ్డు నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటే వెంటనే స్పందించి రోడ్డు ప్రమాదాల నుంచి కాపాడేందుకు తక్షణమే 2 కోట్ల నిధులు కేటాయించగా నేడు ప్రత్యక్షంగా అధికారులతో మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు...

పెద్ద చెరువు కట్ట సమీపంతో పాటు సీతంపేట క్రాస్ రోడ్ ప్రాంతాలలో నిత్యం తరచూ రోడ్డు ప్రమాదంలో జరుగుతూ చాలావరకు మరణిస్తున్నారనీ ఈ రోడ్డు మార్గంలో సెంట్రల్ లైటింగ్ మరియు డివైడర్లు లేకపోవడమే కారణంగా నిత్యం మరణాలు జరుగుతున్నాయని 2 కోట్ల రూపాయల తో పనులు జరుగుతున్న సందర్భంగా పర్యవేక్షించారు

గత పాలకులు 10సం. లుగా ఎన్నో ప్రమాదాలు జరిగిన పట్టించుకున్న పాపాన పోలేదు కాని ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని దూర దృష్టితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి నిధులు తీసుకొస్తే బీజేపీ బిఆర్ఎస్ నాయకులు మేము తీసుకొచ్చామని చెప్పుకోవడం చాలా సిగ్గు చేటు అన్నారు....

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ మాజీ దేవస్థానం చైర్మన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు. జన్ను రవీందర్. జడ్పిటిసి ఇంజమూరి వెంకటేశ్వర్లు. కోడల మురళి. పెద్దమ్మ రామ్ నర్సింహులు. జడ్పిటిసి పోతరాజు ప్రభాకర్. యూత్ అధ్యక్షుల ఇందిరమ్మ కమిటీ సభ్యులు తాళ్ల మధు. బోయిని శశికాంత్. సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎర్రగట్టుగుట్ట ధర్మకర్త బిగుళ్ల సురేష్. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# మే 7న అంబేద్కర్ 12 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ

**నవాబ్ పేట్ మండలంలో గోడపత్రికలను విడుదల చేసిన దళిత సంఘాల నాయకులు.**



వికారాబాద్ ,29 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ గోడల పోస్టర్ ను మంగళవారం నాడు నవపేట్ మండల కార్యాలయంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో పోస్టర్ ను విడుదల చేశారు .వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తాలో 12 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని మే 7న ఘనంగా ఆవిష్కరించనున్నారు. అంతటి గొప్ప కార్యక్రమానికి సహకరించిన తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు దళిత సంఘాల నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

అందరూ ఆహ్వానితులే.. దళిత సంఘాల నాయకులు.

అణగారిన వర్గాలకు బిఆర్ అంబేద్కర్ నిలువెత్తు రూపం అని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం సమ సమాజాన్ని నిర్మించిందని, అంబేద్కర్ వారసులుగా అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్నారు. వికారాబాద్ జిల్లాలో మరి ఎక్కడలేని విధంగా అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని రూపొందించారు. భావితరాలకు అంబేద్కర్ ఆశలను అందించే విధంగా నిర్మాణం చేశారు. బడుగు బలహీన వర్గాలను ఇతర వర్గాల స్థాయికి తీసుకెళ్లిన ఘనత బి ఆర్ అంబేద్కర్ కె దక్కుతుందని దళిత సంఘాల నాయకులు అన్నారు. 12 అడుగుల కాంస్య విగ్రహాన్ని మే 7న వికారాబాద్ లో ఘనంగా ఆవిష్కరించనున్న శుభ సందర్భంలో ఆయన విగ్రహావిష్కరణకు అందరూ ఆహ్వానితులేనని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్ విడుదల కార్యక్రమంలో వివిధ దళిత సంఘాల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో దోపిడీ



అనంతపురం ,29 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):అనంతపురం జిల్లా గుత్తి వద్ద నిజామాబాద్-తిరుపతి రాయలసీమ ఎక్స్‌ప్రెస్ లో చోరీ జరిగింది. ఆగి ఉన్న రైలులోకి ఐదుగురు దుండగులు చొరబడి చోరీకి పాల్పడ్డారు. సోమవారం అర్ధరాత్రి దాటాక 1.30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రయాణికులకు చెందిన బంగారం, నగదుతో పాటు విలువైన వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లారు. అమరావతి ఎక్స్‌ప్రెస్‌కు లైన్‌క్లియర్ చేసేందుకు గుత్తి శివారులో రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌ను నిలిపారు. ఈ సమయంలోనే దుండగులు ఆ రైలులోకి 10 బోగీల్లో దోపిడీకి పాల్పడ్డారు. దీనిపై 20 మంది బాధితులు తిరుపతి రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# జీవించే హక్కును కాలరాస్తున్న ఆపరేషన్ కగార్, ఉగ్రదాడులు

**- పెర్క సునీత, పిఓడబ్ల్యూ (విముక్తి) అధ్యక్షతన జరిగిన చర్చాగోష్టిలో స్పష్టం చేసిన రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నేతలు.**
**- ఆపరేషన్ కగార్ ను ఎత్తివేసి, శాంతి చర్చలు జరపాలని డిమాండ్.**



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,29 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ) :ఉగ్ర భూతం, ఆపరేషన్ కగార్ రెండు కూడ దేశ ప్రజలకు ప్రమాదం అని, అవి జీవించే హక్కును కాలరాస్తున్న అమానవీయమైన దాడులకు వ్యతిరేకంగా ఎక్కడికక్కడ సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఆసన్నమైనదని జవహర్ నగర్ లోని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలకు చెందిన నేతలు స్పష్టం చేశారు. 2025, ఏప్రిల్-28, సోమవారం రోజు సాయంత్రం, దళిత సంక్షేమ భవన్, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్, కాప్రా, మేడ్చల్ లో పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత అధ్యక్షతన "జమ్మూలో ఉగ్రదాడి మరియు మధ్య భారతదేశంలో ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్న వరుస దాడులపై చర్చా కార్యక్రమం" వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగింది. మానవత్వాన్ని మంట గలిపే ఆపరేషన్ కగార్, ఉగ్రదాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ, కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్ ఎం.డి. పాషామియా, టి.కాలేషా ప్రకటించారు. మతం పేరుతో ఉన్మాద ప్రేరేపిత ఉగ్రదాడులు, ఆర్ఎస్ఎస్ ఏజెండాలో బాగమైన ఒకేచట్టం, ఒకేమతం, ఒకే రాజ్యాంగ లక్ష్య సాధనకు మణిపూర్, గుజరాత్, పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో విద్వేషపూరిత ఘర్షణలు, ఆపరేషన్ కగార్ పేరుతో వరుసగా జరుగుతున్న దాడులు అన్నికూడ కార్పొరేట్ సంస్థల దోపిడీకి బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రాజకీయ విధానాలే కారణం అని సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ వి.ప్రవీణ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆపరేషన్ కగార్ పై స్పందిస్తున్నారని, దశాబ్ధాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ మరియు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు బడుగు, బలహీన వర్గాల ప్రయోజనాలకే పెద్దపీట వేసిందని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ పేర్కొన్నారు. తమ పార్టీల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉగ్ర చర్యలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు, క్రొవొత్తుల ప్రదర్శనలు జరిగాయాని, ఆదివాసి ప్రజలను అపరేషన్ కగార్ పేరుతో హతమార్చడం అప్రజాస్వామికం అని, వెంటనే శాంతి చర్చల ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం కొనసాగించాలని సిపిఐ దర్శనం యాదగిరి, సిపిఎం శివన్నారాయణ, నగేష్ డిమాండ్ చేశారు. వైధిక బ్రాహ్మణీయ మనువాద కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వలనే జమ్మూలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, ఆదివాసులను, వారికి మద్దతుగా నిలబడిన మావోయిస్టులను కగార్ పేరతో చంపడాన్ని ఖండిస్తూ, వెంటనే శాంతి చర్చలు జరపాలని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ యాదన్న, ఐ.ఎఫ్.టి.యు. శివబాబు, డిమాండ్ చేశారు. మధ్యభారత దేశంలో 600 సైనిక క్యాంపులు, 7 లక్షల కేంద్ర మిలటరీ బలగాలు గత పదిహేను నెలలుగా ఆదివాసులను, వారి న్యాయమైన, ప్రజాస్వామికమైన 1996 పేసా చట్టం లాంటి అటవీ హక్కుల సంరక్షణకు పాటుపడుతున్న మావోయిస్టులను ఇప్పటిదాకా సుమారు 500 మందిని ఎన్ కౌంటర్ల పేరుతో హతమార్చారని, బుద్ధి జీవులు, మేదావులు, ప్రజలు ఐక్యంగా జీవించే హక్కును నిలబెట్టుకోవాలని, ఆపరేషన్ కగార్ అంటే? అంతిమ యుద్ధం అని గ్రహించి, ఆదివాసి ప్రజలపై జరుపుతున్న ఈ యుద్ధాన్ని ఆపడానికి శాంతి చర్చలకు కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చేలా ఒత్తిడి పెంచాలని పౌర సమాజానికి పిడిఎం చంద్రమౌళి విజ్ఞప్తి చేశారు. జమ్మూలో ఉగ్రదాడి జరిగిన, ఒక గంటన్నర తర్వాత భద్రతా దళాలు ఘటన స్థలానికిచేరుకున్నాయంటే? పర్యాటకుల పట్ల కేంద్రం ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని, మతం పేరు తెలుసుకొని కాల్పులు జరిపారని మీడియా ముందు చెప్పాలని ఒకపసిబిడ్డ తల్లిని పట్టుకుని స్థానిక బీజేపీకి చెందిన వ్యక్తిబెదిరించినతీరుమానవత్వానికి, సభ్యసమాజానికేమాయనిమచ్చ అని, అమాయక గిరిజన ప్రజలహక్కులఉల్లంఘునకు బీజేపీ ప్రభుత్వం పాల్పపడడాన్ని కవి, రచయిత ఎస్.కె.మీరా ఖండించారు. 28 రకాల అపారమైన అటవీ ఖనిజ సంపదలను ఆదానీ, అంబానీ లాంటి బడాబాబుల దోపిడీకి కట్టబెట్టెందుకు కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల బూచిని చూపించి, ఆదునిక యుద్ధ పరికలతో ఆదివాసులను కాల్చి చంపుతున్నారని, ఉగ్రవాదం తన లక్ష్య సాధనకు అమాయక ప్రజలను పొట్టన పెట్టుకోవడాన్ని పీకేఎం జాన్ తీవ్రంగా మండిపడ్డారు.డబుల్ ఇంజన్ సర్కార్ బీజేపీ అనుసరిస్తున్న రాజ్యాంగ విరుద్ధ అప్రజాస్వామిక విధానాలు కార్పొరేట్ల ప్రయోజనాలకోసం జరిగిన దాడులుగా భహుజన సత్త బండకింది సింగరయ్య గౌడ్, భహుజన రక్షణ సమితి జావేద్, విజయ్ శంకర్ అభివర్ణించారు. ఇప్పటిదాకా జరిగిన ఆదివాసి, మావోయిస్టు హత్యలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జీచే విచారణ చేపట్టాలని, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు బుద్ధి జీవులు, మేదావులు ముందుకు తెచ్చిన శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ తన సంసిద్ధతను వ్యక్తం చేసిన పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం కూడ శాంతి చర్చలకు సిద్దపడాలని ఈ సందర్భంగా ఇఫ్టూ షేక్ షావలి, చైతన్య మహిళా సంఘం అల్లూరి సావిత్రి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మరియు దళిత సంక్షేమ భవన్ జేసుదాసు, వికలాంగుల సంఘం అంజినేయులు, ముస్లిం కమిటీ సైయద్, వహీద్, ఇఫ్టూ బడిగే వెంకటేష్ తదితరులు ఈ చర్చా గోష్టిలో పాల్గొన్నారు.




# సమ్మయ్య నగర్ ఇంజనీరింగ్ కాలనీకి ఇండ్ల పట్టాలు ఇవ్వాలి రిలే నిరహ దీక్షలు



హనుమకొండ,29 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ) :సమ్మె నగర్ ఇంజనీరింగ్ కాలనీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని రిలే నిరహదీక్షలు సమ్మయ్య నగర్ స్మారక కేంద్రం వద్ద తవటం వెంకన్న కుక్కముడి రవీందర్ అధ్యక్షతన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి కేయూ ప్రొఫెసర్ శ్రీనివాస్ సిపిఎం జిల్లా కమిటీ నాయకులు ఎం చుక్కయ్య జి వెంకట్ మండల కమిటీ నాయకులు కే ప్రసాద్ వీ రాజు అరుణ లత అనిత



సమ్మయ్య నగర్ నాయకులు కందుకూరి విరాట్ మహిళా నాయకులు ఏ రాధిక సుజాత అక్క రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు

జి ప్రభాకర్ రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ సమ్మయ్య నగర్ ఇంజనీరింగ్ కాలనీ గత 30 సంవత్సరాల నుండి అనేక పోరాటాలు చేసి కొంతమందికి పట్టాలు వచ్చే విధంగా చేసింది కానీ గత 30 సంవత్సరాల నుండి సమయ నగర్ ఇంజనీరింగ్ కాలనీలో దాదాపుగా 186 మందికి ప్రభుత్వాలు టిడిపి అయితే నేమి టిఆర్ఎస్ అయితే నేమి ప్రజలకు ఓట్లు వేయించుకొని పట్టాలి ఇవ్వకుండా కుట్ర పన్నారు పట్టాలు ఇచ్చినటువంటి వాళ్లకు ఇంటి నెంబర్స్ ఇవ్వట్లేదు మెయిన్ రోడ్డుకు సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని సైడ్ డ్రైనేజీ తులసి బార్ నుండి 100 ఫీట్ రోడ్ మీదుగా ప్రెసిడెంట్ స్కూల్ వరకు నిర్మించలేదు అందుకోసం ఇప్పుడున్న ప్రభుత్వము వెంటనే పట్టాలు ఇంటి నెంబర్స్ మంజూరు చేయాలని ఈ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు నిరంతరము పోరాటం చేస్తామని అధికార యంత్రాంగము వెంటనే స్పందించి సమస్యను పరిష్కారం చేయాలని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి వి వీరన్న మాట్లాడుతూ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు మున్సిపల్ ఆఫీస్ ముందు కలెక్టర్ ఆఫీస్ ముందు కంటిన్యూగా ఈ ప్రోగ్రాం చేపడుతామని మొత్తం డివిజన్లో ఉన్నటువంటి ప్రజలందరినీ ఏకం చేసి పోరాటాలు చేస్తామని వెంటనే స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు స్పందించి సమస్యను పరిష్కారం చేయాలని అన్నారు



వి వీరన్న
సిపిఎం హనుమకొండ పశ్చిమ మండల కార్యదర్శి

# బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్గాం బంద్ కు సంపూర్ణ సహకారం అందిస్తున్న వర్తక వ్యాపార యజమానులకు శిరస్సు వంచి కృతజ్ఞతలు .

**బీజేపీ నాయకులు బోడకుంట సుభాష్..**



రామగుండం,29 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): అంతర్గం మండలం లో నిర్వహించిన బీజేపీ బంద్ విజయవంతం గా, ప్రశాంతంగా అన్ని వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్నారు. ఉదయం 7 గంటలకు బీజేపీ శ్రేణులు మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్ ఆధ్వర్యంలో చేరుకొని బంద్ ను పర్యవేక్షించారు.. అనంతరం సుభాష్ మాట్లాడుతూ.... జమ్మూ లోని పహాల్గం లో టెర్రరిస్ట్ లు దాడి చేసి 27 మంది ని పొట్టన పెట్టుకోవడం హెయమైన చర్య.... దీనికి పూర్తి బాధ్యత పాకిస్తాన్ దే.....




దేశం అవతల ఉన్న తీవ్రవాదుల కంటే దేశం లోపల ఉన్న ద్రోహులు అత్యంత ప్రమాదకరం.... సింధు నది జలాలు ఆపి పాకిస్తాన్ ను చావు దెబ్బ తీస్తే సబబు కాదు అంటూ ప్రతిపక్షం మాట్లాడడం కూడా ద్రోహమే... పాకిస్తాన్ కు నీళ్లు ఆపితే ప్రతిపక్షం గొంతు ఆరినట్టు ఉంది... ఇట్లాంటి సంక్లిష్ట సమయం లో ఐక్యత గా ఉండి ఖండించాలి.. అతి త్వరలో పాకిస్తాన్ దేశాన్ని ప్రపంచ చిత్ర పఠం లో లేకుండ చేసే ప్రక్రియ కొనసాగుతుంది... ప్రధాని మోడీ కి 140 కోట్ల మంది భారతీయులు అండ గా ఉన్నారు అని అన్నారు...

ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్, మాడ అనిల్ రెడ్డి, అలకుంట మల్లేష్,బాలసాని సత్యం గౌడ్, తమ్మన్నావేణి మల్లేష్, ఆకుల హరీష్, కొల్లూరి పురుషోత్తం, బొంతు రఘు మాడ ప్రభాకర్ రెడ్డి, బాధవత్ అనిల్ నాయక్,గంగారాం తదితరులు పాల్గున్నారు..

# ఉదయం లేవగానే ఈ పని అస్సలు చేయకండి..

హెల్త్ న్యూస్,29 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): ఉదయం నిద్రలేవగానే చాలా మంది వెంటనే టాయిలెట్‌కు వెళ్లిపోతారు. కానీ ఇది శరీర సహజ ప్రక్రియకు అనుకూలం కాదు. మేల్కొన్న వెంటనే ముందుగా ఒక గ్లాసు వెచ్చని నీరు తాగాలి. ఆ తర్వాత చిన్న నడక లేదా తేలికపాటి వ్యాయామం చేయాలి. ఇలా చేస్తే ప్రేగులు మేల్కొని సరిగా పనిచేస్తాయి. మలబద్ధకం వంటి సమస్యలు దూరం అవుతాయి.



రాత్రంతా నిద్రపోయాక కూడా కొందరికి మలవిసర్జన సరిగా జరగదు. దీనికి కారణం మన ఉదయపు అలవాట్లు. నిద్రలేచిన వెంటనే టాయిలెట్‌కు వెళ్లడం ఒక తప్పు చర్య. ఇలా చేయడం వల్ల ప్రేగులు మేల్కొనడానికి సమయం ఇవ్వకుండా మలవిసర్జనకు బలవంతంగా ప్రయత్నం చేయాల్సి వస్తుంది. దీని ఫలితంగా మలబద్ధకం, కడుపు గందరగోళం వంటి సమస్యలు తలెత్తుతాయి. అందుకే మేల్కొన్న తర్వాత కొన్ని సరైన అలవాట్లు పాటించాలి.

రాత్రి 7 నుంచి 8 గంటలు నిద్రపోయిన తర్వాత శరీరంలో నీరు కొంత తగ్గిపోతుంది. దీని ప్రభావం జీర్ణవ్యవస్థపై కూడా పడుతుంది. అందువల్ల మేల్కొన్న వెంటనే ఒక పెద్ద గ్లాసు వెచ్చని నీరు తాగాలి. ఇది శరీరంలో మళ్లీ తగినంత నీరు చేరుస్తుంది. జీర్ణ అవయవాలు మేల్కొంటాయి. నీరు తాగకపోతే ప్రేగులు ఎండిపోతాయి. అప్పుడు మలవిసర్జన కష్టతరమవుతుంది. అందుకే ప్రతి రోజు ఉదయం మొదటి పనిగా మంచి నీరు తాగడం అలవాటు చేసుకోవాలి.

వైద్య నిపుణుల మాట ప్రకారం మేల్కొన్న వెంటనే టాయిలెట్‌కు వెళ్లడం మంచిది కాదు. కనీసం 15 నుండి 20 నిమిషాలు గడిపిన తర్వాత మాత్రమే టాయిలెట్‌కు వెళ్లాలి. ఆ సమయంలో శరీరం తగిన హైడ్రేషన్ పొందుతుంది. జీర్ణవ్యవస్థ మెల్లగా పనిచేయడం ప్రారంభిస్తుంది. ఫలితంగా మలవిసర్జన సులభంగా జరుగుతుంది. నీరు తాగకుండా లేదా శరీరాన్ని కదలించకుండా వెంటనే టాయిలెట్‌కు వెళ్తే.. మలం సంపూర్ణంగా బయటకు రాదు. తర్వాత మలబద్ధకం సమస్య ఎదురవుతుంది.

ఉదయం మేల్కొనగానే పెద్ద గ్లాసు నీరు తాగాలి. ఆ తర్వాత కనీసం 5 నిమిషాలు నడక లేదా తేలికపాటి వ్యాయామం చేయాలి. నడక వల్ల ప్రేగులు ఉత్తేజితమవుతాయి. శరీరం వ్యర్థాలను బయటకు పంపేందుకు సిగ్నల్ ఇస్తుంది. మరో ముఖ్యమైన విషయం.. టాయిలెట్‌లో మొబైల్ ఫోన్ వాడకూడదు. మొబైల్ ఉపయోగించడం శరీర శ్రద్ధను తగ్గిస్తుంది. ఫలితంగా టాయిలెట్ పని ఆలస్యమవుతుంది. టాయిలెట్ సమయంలో ప్రశాంతంగా ఉండటం మంచిది.

ఉదయం మేల్కొన్న వెంటనే టాయిలెట్‌కు వెళితే శరీరానికి తగినంత హైడ్రేషన్ ఉండదు. ప్రేగులు సరిగా పనిచేయవు. ఫలితంగా మలబద్ధకం వచ్చే అవకాశాలు పెరుగుతాయి. ఇది దైనందిన జీవితాన్ని కూడా ప్రభావితం చేయొచ్చు.

వైద్య నిపుణులు చెబుతున్నట్టు.. టాయిలెట్‌కు వెళ్లే ముందు నీరు తాగడం, తేలికపాటి కదలికలు చేయడం చాలా ముఖ్యం. ప్రతిరోజూ ఈ అలవాట్లు పాటిస్తే మలబద్ధకం, ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు మటుమాయం అవుతాయి. ఆరోగ్యంగా ఉండటానికి సరైన అలవాట్లు చాలా అవసరం.

# వీటిని తిని మెదడు పనితీరును పెంచుకోండి



హెల్త్ న్యూస్,29 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):బ్రెయిన్ పవర్. మెదడు పనితీరును పెంచుకునేందుకు ఇప్పుడు చెప్పబోయే పదార్థాలు తీసుకుంటుంటే చాలు. అవేమిటో తెలుసుకుందాము.

ఒమేగా ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉండే చేపలు

బ్లూబెర్రీస్‌లోని యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయి.

బ్రోకలీలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ కె ఉంటాయి.

వాల్‌నట్స్‌లో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ ఇ మెదడుకు మంచివి.

గుమ్మడికాయ గింజల్లో ఇనుము, జింక్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి.

డార్క్ చాక్లెట్ జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది .సిట్రస్ పండ్లు మెదడుకు కూడా మంచివి.

# గుండెపోటు వచ్చే నెల ముందు శరీరంలో కనిపించే లక్షణాలు

హెల్త్ న్యూస్,29 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): ప్రస్తుత బిజీ లైఫ్‌స్టైల్‌లో ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం ఒక సవాల్‌గా మారింది. చాలా మంది బరువు పెరగడం, మధుమేహం వంటి సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. అయితే, చాలా మందిని భయపెడుతున్న అంశం గుండెపోటు. ఈ రోజుల్లో చాలా మంది గుండె పోటుతో ఆకస్మాత్తుగా చనిపోతున్నారు. యువత కూడా గుండె పోటు బారిన పడుతున్నారు. గుండెపోటు అనేది తీవ్రమైన ఆరోగ్య సమస్య. ఇది అకస్మాత్తుగా సంభవించవచ్చు.

చాలా సందర్భాలలో హార్ట్ ఎటాక్ ప్రాణాంతకం కావచ్చు. గుండెకు రక్త ప్రసరణకు ఆటంకం ఏర్పడి, గుండె కండరానికి నష్టం వాటిల్లినప్పుడు ఇది సంభవిస్తుంది. గుండెపోటు యొక్క కొన్ని లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి. మరికొన్నింటిని గుర్తించకపోవచ్చు. గుండెపోటు సంకేతాలు లేదా లక్షణాలు తెలుసుకోవడం చాలా ముఖ్యం. దీంతో సకాలంలో చికిత్స అందించవచ్చు. అయితే, గుండెపోటు వచ్చే నెల ముందు శరీరంలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయని మాయె క్లినిక్ చెబుతుంది. వీటిని సకాలంలో గుర్తించకపోతే ప్రమాదం తప్పదు. ఆ లక్షణాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.

ఛాతీ నొప్పి

మాయో క్లినిక్ ప్రకారం, ఛాతీ మధ్యలో నొప్పి, మంట, ఒత్తిడి లేదా భారంగా అనిపిస్తే , దానిని తేలికగా తీసుకోకూడదు. ఇది గుండెపోటుకు



అత్యంత సాధారణమైన, మొదటి సంకేతం. ఒక నెల ముందు నుంచి తరచుగా ఈ లక్షణం కనపడితే లైట్ తీసుకోండి. వెంటనే వైద్యుణ్ని సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. కొన్నిసార్లు ఈ నొప్పి ఛాతీ నుంచి చేతులు, మెడ, వీపు, దవడ లేదా కడుపు వరకు వ్యాపిస్తుంది. ఈ నొప్పి సాధారణంగా ఛాతీ మధ్యలో సంభవిస్తుంది. కొన్ని నిమిషాల కంటే ఎక్కువ కాలం ఉంటుంది. అయితే, ఛాతీ నొప్పి కొన్నిసార్లు గ్యాస్ వల్ల కూడా రావచ్చు. అయితే, గ్యాస్ నొప్పి కడుపు పైభాగంలో లేదా ఛాతీ దిగువ భాగంలో సంభవిస్తుంది. నొప్పి తాత్కాలికం, గ్యాస్ బయటకు వెళ్లడంతో ఉపశమనం లభిస్తుంది.

బలహీనత, అలసట

ఎటువంటి కష్టం, పని చేయకపోయినా చాలా అలసిపోయినట్లు అనిపిస్తే, అది గుండెపోటుకు సంకేతం కావచ్చు. గుండె శరీరంలోని ఇతర భాగాలకు తగినంత మొత్తంలో ఆక్సిజన్ ఉన్న రక్తాన్ని సరఫరా చేయలేనప్పుడు, శరీరం త్వరగా అలసిపోతుంది. ఈ అలసట సాధారణంగా కొన్ని రోజులు లేదా వారాల ముందుగానే ప్రారంభమవుతుంది. రోజు రోజుకి అలసట క్రమంగా పెరుగుతుంది. ఈ లక్షణం మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. ఇది తరచుగా కనిపిస్తే వెంటనే వైద్యుణ్ని సంప్రదించి తగిన వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిది.

శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది

ఎటువంటి పని చేయకుండా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటే అది గుండె సమస్యకు సంకేతం కావచ్చు. ఛాతీ నొప్పితో పాటు శ్వాస ఆడకపోవడం తరచుగా సంభవిస్తుంది. కానీ కొన్నిసార్లు ఈ లక్షణం ఒంటరిగా కూడా కనిపిస్తుంది. గుండె సరిగ్గా పనిచేయలేనప్పుడు, ఊపిరితిత్తులు సరైన మొత్తంలో ఆక్సిజన్‌ను అందుకోలేనప్పుడు ఈ సమస్య వస్తుంది. ఉన్నట్టుండి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతుంటే, అది గుండెపోటుకు సంకేతం కావచ్చు.

చెమటలు పట్టడం

గుండెకు రక్త సరఫరా సరిగ్గా లేనప్పుడు.. విపరీతంగా చెమట పట్టడం ప్రారంభమవుతుంది. చాలా మంది దీనిని సాధారణ చెమట అని భావించి విస్మరిస్తారు, కానీ ఇది గుండెపోటుకు సంకేతం కావచ్చు. నెల ముందు నుంచి ఈ లక్షణం తరచుగా కనిపిస్తుంది. ఈ చెమట సాధారణంగా ఒత్తిడి లేదా వేడి వల్ల కలగదు. కానీ శరీరం లోపల జరుగుతున్న కొంత అవాంతరానికి సంకేతం కావచ్చు. ఎటువంటి కారణం లేకుండా మీకు చెమటలు పడుతుంటే, దానిని లైట్ తీసుకోవద్దు.

తల తిరగడం

ఎటువంటి కారణం లేకుండా తల తిరుగుతున్నట్లు అనిపిస్తే లేదా మీరు లేచిన వెంటనే చీకటిగా అనిపిస్తే, అది గుండె బలహీనతకు సంకేతం కావచ్చు. హార్ట్ ఎటాక్ ముందు గుండె పనిచేసే సామర్థ్యం తగ్గుతుంది. దీని కారణంగా తగినంత రక్తం మెదడుకు చేరదు. దీంతో రక్తపోటు తగ్గడం ప్రారంభమవుతుంది. దీనివల్ల తలతిరగడం, కళ్లు బైర్లు కమ్మడం, మూర్ఛపోవడం వంటి లక్షణాలు కనిపించవచ్చు. మీకు అకస్మాత్తుగా తల తిరుగుతున్నట్లు అనిపిస్తే, అది గుండె సంబంధిత సమస్యకు సంకేతం కావచ్చు.

నిద్రలేమిజి

రాత్రిపూట మీ నిద్రకు పదేపదే అంతరాయం కలుగుతుంటే లేదా విశ్రాంతి లేకుండా అనిపిస్తుంటే, అది గుండెపోటుకు ముందస్తు సంకేతం కావచ్చు. చాలా మంది దీనిని ఒత్తిడి అని భావించి విస్మరిస్తారు. కానీ ఇది వారి అతిపెద్ద తప్పు కావచ్చు. సడన్‌గా రాత్రిళ్లు మెలకువ, నిద్రపోవడానికి ప్రయత్నిస్తే సరిగ్గా పట్టకపోవడం గుండెపోటుకు సంకేతాలు కావచ్చు. ఈ లక్షణాలు పదే పదే కనిపిస్తే వైద్యుణ్ని సంప్రదించి తగిన వైద్య పరీక్షలు చేయించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.




# 100 గంటల్లోనే గట్టిగా ఇచ్చేశాడు

## సెహ్వాగ్‌కు దిమ్మతిరిగేలా కౌంటర్

స్పోర్ట్స్ న్యూస్,29 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):100 గంటల్లోనే 14 ఏళ్ల కుర్రాడు టీమిండియా దిగ్గజానికి ఇచ్చి పడేశాడు. వైభవ్ సూర్యవంశీ తాను సరైనవాడనని, వీరేంద్ర సెహ్వాగ్ స్టేట్‌మెంట్ తప్పు అని నిరూపించాడు. ఐపీఎల్ ఆటతో కొంతకాలం మాత్రమే సంతోషంగా ఉండే వారిలో వైభవ్ సూర్యవంశీ ఒకరని అభిప్రాయపడిన సెహ్వాగ్.. 14 ఏళ్ల ఈ ఆటగాడు తన ఆలోచనను మార్చుకుని, సెహ్వాగ్ ఆలోచన తప్పుని నిరూపించే పని చేశాడు. ఏప్రిల్ 28 సాయంత్రం, జైపూర్ మైదానంలో సెహ్వాగ్‌కి గట్టిగా ఇచ్చేశాడు. మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ రాజస్థాన్ రాయల్స్ ముందు 210 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఆ లక్ష్యాన్ని సాధించడంలో వైభవ్ విశ్వరూపాన్ని ప్రదర్శించాడు.



రాజస్థాన్ విజయంతో సెహ్వాగ్‌కు గట్టిగా ఇచ్చేసిన వైభవ్..!

గుజరాత్ టైటాన్స్‌పై వైభవ్ సూర్యవంశీ 38 బంతుల్లో 101 పరుగులు చేసిన విధ్వంసక ఇన్నింగ్స్‌ను చూసిన ఎవరైనా, ఇంతకు ముందు ఇలాంటి ఇన్నింగ్స్ ఎప్పుడూ చూసి ఉండరు. కేవలం 14 సంవత్సరాల వయస్సులో ఇలాంటి డేంజరస్ ఇన్నింగ్స్ చూసే అదృష్టం ఎప్పుడూ రాదు. వైభవ్ సూర్యవంశీ ఇన్నింగ్స్ రాజస్థాన్ రాయల్స్‌కు భారీ విజయాన్ని అందించడమే కాకుండా, అతని ఇన్నింగ్స్ సెహ్వాగ్ మాటలకు తగిన సమాధానంగా కూడా దొరికిందని అంతా అంటున్నారు.

వైభవ్ గురించి సెహ్వాగ్ ఏమన్నాడంటే?

ఇప్పుడు వైభవ్ సూర్యవంశీ గురించి వీరేంద్ర సెహ్వాగ్ ఏం చెప్పాడో తెలుసుకుందాం.. సెహ్వాగ్ చెప్పిన 96 గంటలు అంటే వైభవ్ సెంచరీకి 4 రోజుల ముందు. ఏప్రిల్ 24న, రాజస్థాన్ జట్టు ఆర్‌సీబీతో మ్యాచ్ ఆడింది. ఆ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ బ్యాట్‌కు ముందుగానే విరామం లభించింది. ఆ తర్వాత సెహ్వాగ్ మాట్లాడుతూ, తన అరంగేట్రం చాలా బాగుంది. మొదటి బంతికే సిక్స్ కొట్టాడు. బహుశా వచ్చే ఏడాది అతను ఆడకపోవచ్చు' అంటూ చెప్పుకొచ్చాడు.

ఒకటి లేదా రెండు మ్యాచ్‌ల్లోనే పేరు పొందిన చాలా మంది ఆటగాళ్లు రావడాన్ని తాను చూశానని సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు. కానీ, ఎందుకంటే వారు ఒక స్టార్ అయ్యారని భావిస్తారు. ఇలా కొద్ది గంటల్లోనే గుజరాత్ టైటాన్స్‌పై వైభవ్ 35 బంతుల్లో సెంచరీ చేసి, సెహ్వాగ్ మాటలకు రివర్స్ కౌంటర్ ఇచ్చాడని అంతా అంటున్నారు.

సచిన్ శైలిలో బ్యాట్‌తో ఆన్సర్..

ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, సెహ్వాగ్‌కు వైభవ్ సూర్యవంశీ తన బ్యాట్‌తో సమాధానం ఇచ్చాడు. సచిన్ టెండూల్కర్‌లా విమర్శకులకు తన బ్యాట్‌తో సమాధానం ఇస్తున్నాడంటూ నెటిజన్స్ అంటున్నారు. ఈ క్రమంలో తాను క్రికెట్ ఆడేందుకు వచ్చానని, ఎవరికీ భయపడనంటూ షాకింగ్ కామెంట్స్ చేశాడు.

# ఐపీఎల్‌లో మ్యాచ్‌ల పెంపు?



స్పోర్ట్స్ న్యూస్,29 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)కి కాసుల వర్షం కురిపిస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో మ్యాచ్‌ల సంఖ్యను మరింత పెంచేందుకు బోర్డు సన్నాహకాలు మొదలు పెట్టింది. 2022 సీజన్ నుంచి 10 జట్లతో 74 మ్యాచ్‌లను నిర్వహిస్తుండగా.. 2028 నాటికి మ్యాచ్‌ల సంఖ్యను 94కు పెంచాలని యోచిస్తున్నట్టు ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ తెలిపారు. ప్రస్తుతమున్న మీడియా హక్కుల కాలపరిమితి (2027) ముగిసిన వెంటనే దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశముందని ఆయన చెప్పాడు.

# ఫైనల్లో ఏడుగురు



స్పోర్ట్స్ న్యూస్,29 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): : జోర్డాన్ వేదికగా జరుగుతున్న ఏషియన్ జూనియర్ బాక్సింగ్ టోర్నీలో భారత బాక్సర్ల జోరు దిగ్విజయంగా కొనసాగుతున్నది. అండర్-17లో ఆరుగురు మహిళలు, ఏడుగురు పురుషులు ఫైనల్స్‌కు దూసుకెళ్లి కనీసం రజత పతకం ఖాయం చేశారు. దీంతో అండర్-15, 17 కేటగిరీల్లో భారత్‌కు ఇప్పటి వరకు 21 పతకాలు ఖరారయ్యాయి. మహిళల అండర్-17 సెమీస్‌లో ఖుషి చాంద్, అహనశర్మ, జన్నత్, సిమ్రన్‌జీత్‌కౌర్, హర్సిక, అన్షిక ప్రత్యర్థులపై విజయాలతో తుదిపోరులో నిలిచారు. మరోవైపు పురుషుల విభాగంలో దేవాంశ్ వియత్నాం బాక్సర్‌పై గెలిచి పసిడి పోరుకు అర్హత సాధించాడు.

# స్పిన్ బౌలింగే అని హెల్మెట్ తీశాడు..

స్పోర్ట్స్ న్యూస్,29 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):క్రికెట్‌లో ఉత్సాహమే కాదు కొన్నిసార్లు ప్రాణాలకు కూడా ప్రమాదం ఉంటుంది. వెస్టిండీస్‌లో జరుగుతున్న బ్రేక్‌అవుట్ టీ20 లీగ్ మ్యాచ్‌లో కూడా ఇలాంటిదే కనిపించింది. అక్కడ హెల్మెట్ లేకుండా బ్యాటింగ్ చేస్తున్న బ్యాట్స్‌మన్ ముఖంపై బంతి తగిలింది. ఈ ప్రమాదం జరిగిన బ్యాట్స్‌మన్ పేరు అలిక్ అథనాజ్. ప్రత్యక్ష మ్యాచ్‌లో కరేబియన్ బ్యాట్స్‌మన్‌కు ప్రమాదం జరిగింది. అయితే, ఈ సమయంలో అతను హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు.



గాయపడటానికి ముందు 34 బంతుల్లోనే హాఫ్ సెంచరీ..

బ్రేక్‌అవుట్ టీ20 లీగ్‌లో విండ్‌వార్డ్ ఐలాండ్ వర్సెస్ గయానా రెయిన్‌ఫారెస్ట్ మధ్య మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో, విండ్‌వార్డ్ ఐలాండ్ జట్టు మొదట బ్యాటింగ్ చేయడానికి వచ్చింది. ఈ జట్టులో అలిక్ అథనాజే కూడా సభ్యుడు. ఓపెనింగ్ జోడీ కేవలం 9 పరుగుల వద్ద బ్రేక్ అయింది. బ్యాటింగ్ చేయడానికి వచ్చారు. అథనాజే దూకుడుగా కేవలం 34 బంతుల్లోనే తన అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. 50 పరుగుల స్కోరుతో ఆడుతున్న సమయంలో స్పిన్ బౌలింగ్ కారణంగా అథనాజే హెల్మెట్ ధరించలేదు. గయానా రెయిన్‌ఫారెస్ట్ జట్టు స్పిన్నర్ లతీఫ్ వేసిన తదుపరి బంతిని కొట్టడానికి ప్రయత్నిస్తూ, బాల్‌ను తప్పుగా అంచనా వేశాడు. బంతి నేరుగా అతని ముఖానికి తగిలింది. బంతి తగిలిన వెంటనే అథనాజే నోరు పట్టుకున్నాడు. అదృష్టవశాత్తూ, అతనికి ఎటువంటి తీవ్రమైన గాయం కాలేదు. మళ్ళీ ఆడటానికి సిద్ధమయ్యాడు. అయితే, ఈ సంఘటన ఒక క్షణం దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ గాయం అయిన వెంటనే అథనాజే మరుసటి బంతికే సిక్స్ కొట్టాడు. అతను తన స్కోరుకు మరో 41 పరుగులు జోడించాడు. అలిక్ అథనాజ్ 57 బంతుల్లో 5 ఫోర్లు, 7 సిక్సర్లతో 91 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. విండ్‌వార్డ్ ఐలాండ్స్ 20 ఓవర్లలో 166 పరుగులు చేసింది. దీనికి ప్రతిస్పందనగా, 167 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే గయానా రెయిన్‌ఫారెస్ట్ 141 పరుగులు మాత్రమే చేసి 25 పరుగుల తేడాతో మ్యాచ్‌ను కోల్పోయింది.

# టీటీలో భారత్‌కు 13 స్వర్ణాలు



స్పోర్ట్స్ న్యూస్,29 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): దక్షిణాసియా యూత్ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్స్‌లో భారత యువ ప్యాడ్లర్లు పసిడి పతకాల పంట పండించారు. ఖాట్మాండులో ఆదివారం ముగిసిన పలు కేటగిరీలలో భారత్ ఏకంగా 13 స్వర్ణ పతకాలతో సత్తాచాటింది. అండర్-19 బాలికలు, అండర్ -15 బాలికలు, అండర్-15 బాలుర విభాగంలో మూడు స్వర్ణాలు సాధించిన భారత్.. అండర్-19, అండర్-15 డబుల్స్‌లో ఏకంగా ఆరు బంగారు పతకాలతో మెరిసింది. అండర్-19 బాయ్స్, గర్ల్స్ సింగిల్స్ ఈవెంట్స్‌లో నాలుగు పసిడి పతకాలు దక్కాయి.

# జాతీయ స్థాయి బాక్సింగ్ కోచ్‌గా రమేశ్

స్పోర్ట్స్ న్యూస్,29 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) జాతీయ స్థాయి బాక్సింగ్ కోచ్ గా ములుగు జిల్లాకు చెందిన మామిడిపెల్లి రమేశ్ ఎంపికయ్యారు. ఈనెల 30వ తేదీ నుంచి 5వ తేదీ వరకు ఢిల్లీలోని ఛత్రసాల్ స్టేడియంలో జరిగే 68వ ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీల్లో రాష్ట్రం నుంచి పాల్గొనే అండర్-19 బాలికల బాక్సింగ్ జట్టుకు కోచ్‌గా రమేశ్ వ్యవహరించనున్నారు.

క్రాంతి KR TV
బుధవారం 30 ఏప్రిల్ 2025
# సినిమా న్యూస్
epaper.krtvnews.com

## జీవితాన్ని మార్చే చికిత్సాలయం



వైద్యుడు కావాలనే ఎన్నో ఏళ్ల కల నెరవేర్చుకొని తన వృత్తితో ప్రజలకు సేవలు అందించాలని ఓ మారుమూల గ్రామానికి డాక్టర్‌గా వెళ్తాడు ప్రభాత్. పట్టణ జీవితానికి అలవాటు పడిన ఆయన.. వ్యాధులను నయం చేయడమే కాకుండా అక్కడి గ్రామస్తుల మనస్తత్వాలను కూడా మార్చాలని అనుకుంటాడు. మరి ఈ క్రమంలో ఆ యువవైద్యుడికి గ్రామంలో ఎదురైన పరిస్థితులు ఏంటి? అనేది తెలుసుకోవాలంటే 'గ్రామ్ చికిత్సాలయ్' సిరీస్‌ను చూడాల్సిందే. 'పంచాయత్' ఫేమ్ దీపక్ కుమార్ మిశ్రా పర్యవేక్షణలో రూపొందిన ఈ సిరీస్‌కు రాహుల్ పాండే దర్శకత్వం వహించారు. తాజాగా ఈ సిరీస్‌ను అధికారికంగా ప్రకటిస్తూ.. విడుదల తేదీని పంచుకుంది ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్. "ఒక సాధారణ ఉద్యోగం అని భావించిన డా.ప్రభాత్ జీవితాన్ని మార్చేదే 'గ్రామ్ చికిత్సాలయ్'. మే 9న రానుంద"ని వ్యాఖ్యల్ని జోడించింది. బాలీవుడ్ నటులు వినయ్ పాఠక్, అమోల్ పరాశర్, ఆకాంక్ష రంజన్ కపూర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇందులో వైద్యుడిగా అమోల్ పరాశర్ కనిపించనున్నారు

## పూరీ జగన్నాథ్ సినిమాలో విలన్‌గా దునియా విజయ్

పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో విజయ్ సేతుపతి హీరోగా తెరకెక్కనున్న సినిమాలో విలన్‌గా కన్నడ హీరో దునియా విజయ్ ఎంపికయ్యారు. బాలకృష్ణతో 'వీరసింహారెడ్డి' చిత్రంలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్న విజయ్, ఇప్పుడు పూరీ సినిమాతో మరో కీలక పాత్రలో కనిపించబోతున్నారు.'బెగ్గర్' అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందనున్న ఈ చిత్రం షూటింగ్ జూన్‌లో ప్రారంభం కానుంది. ఈ సినిమాలో టబు కూడా ఐదు సంవత్సరాల విరామం తరువాత రీఎంట్రీ ఇస్తోంది. రాధికా ఆప్టే కూడా ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి తిరిగి రావచ్చున్న వార్తలు వినిపిస్తున్నాయి. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో విడుదల కానున్న ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి.



## ఇండస్ట్రీలో విషాదం.. 'ఫ్యామిలీ మ్యాన్ 3' నటుడు అనుమానాస్పద మృతి



బాలీవుడ్ ఇండస్ట్రీలో విషాదం నెలకొంది. పాపులర్ వెబ్ సిరీస్ ఫ్యామిలీ మ్యాన్ 3లో నటిస్తున్న నటుడు రోహిత్ బస్ఫోర్ అనుమానాస్పదంగా మృతి చెందారు. ఈ ఘటన ఆదివారం జరుగగా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సాయంత్రం అస్సాంలోని ఓ జలపాతం వద్ద ఆయన మృతదేహం కనిపించింది. నటుడి ఒంటిపై గాయాలు ఉండడంతో అతడిని ఎవరైనా హత్య చేసి ఉండొచ్చని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం పోలీసులు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్థానిక పోలీసులు తెలిపిన ప్రకారం.. రొహిత్ కొన్ని రోజులు ముందే ముంబయి నుంచి గౌహతికి వచ్చాడని తెలిసింది. ఆదివారం మధ్యాహ్నం స్నేహితులతో కలిసి విహారయాత్రకు వెళ్లగా ఆ తర్వాత ఫోన్ స్విచ్ఆఫ్ రావడంతో అతడి కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది. అయితే జలపాతం వద్ద మృతదేహం ఉందని పోలీసులకు సమాచారం అందంగా.. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సాయంత్రం 6:30 గంటలకు రోహిత్ మృతదేహాన్ని వెలికి తీశారు. ప్రాథమికంగా ప్రమాదవశాత్తు జరిగిందని పోలీసులు అనుమానిస్తున్నప్పటికీ, కుటుంబ సభ్యుల ఆరోపణల నేపథ్యంలో కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

మరోవైపు రోహిత్‌ను రంజిత్ బాస్ఫోర్, అశోక్ బాస్ఫోర్, ధరం బాస్ఫోర్ అనే ముగ్గురు వ్యక్తులు పార్కింగ్ విషయంలో బెదిరించారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అంతేకాకుండా, అమర్‌దీప్ అనే జిమ్ యజమాని రోహిత్‌ను విహారయాత్రకు పిలిచాడని, అతనిపై కూడా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నలుగురు నిందితులు పరారీలో ఉండగా, పోలీసులు వారి కోసం గాలిస్తున్నారు.

పోస్ట్‌మార్టం నివేదికలో రోహిత్ శరీరంపై తల, ముఖం మరియు ఇతర భాగాలపై గాయాలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఇది ప్రమాదం కాదని, హత్యేనని కుటుంబ సభ్యులు గట్టిగా నమ్ముతున్నారు. రోహిత్ బాస్ఫోర్ 'ఫ్యామిలీ మ్యాన్ 3'తో పాటు పలు చిత్రాల్లో నటించారు. నటుడిగా, సహాయక సిబ్బందిగా ఆయన సినీ పరిశ్రమలో పనిచేశారు.

## ఓటీటీలోకి కొత్త చిత్రం..
## నెలలోపే స్ట్రీమింగ్



'పొలిమేర' సిరీస్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు డాక్టర్ అనిల్ విశ్వనాథ్. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన థ్రిల్లర్ చిత్రం '28 డిగ్రీస్ సెల్సియస్' నవీన్ చంద్ర హీరోగా నటించగా ప్రియదర్శి, వైవా హర్ష, షాలిని తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఏప్రిల్ 4న ప్రేక్షకుల ముందుకువచ్చి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుందీ చిత్రం. ఇప్పుడీ సినిమా సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.

## అభిమానికి క్షమాపణలు చెప్పిన ప్రీతి జింటా..



బాలీవుడ్ నటి ప్రీతి జింటా ఓ అభిమానికి క్షమాపణలు చెప్పారు. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ప్రీతి ఎక్స్‌లో అభిమానులతో ముచ్చటించారు. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఈ క్రమంలోనే ఓ అభిమాని 'మీరు భాజపాలో చేరుతున్నారా?' అని అడగ్గా.. దానికి ప్రీతి కాస్త కఠినంగా సమాధానమిచ్చారు. దీంతో నెట్టింట ఆమె తీరుపై విమర్శలు ప్రారంభమయ్యాయి. తాజాగా ఆ ప్రశ్న అడిగిన అభిమానికి ప్రీతి క్షమాపణలు చెప్పారు.

'కొన్ని రోజుల క్రితం మీరు చేసిన పోస్ట్ చూస్తుంటే భవిష్యత్తులో భాజపాలో చేరతారేమో అనిపిస్తుంది. రాజకీయాల్లోకి వస్తారా?' అని అడగ్గా.. దానికి ప్రీతి సమాధానమిస్తూ.. "సోషల్ మీడియాతో వచ్చే ఇబ్బంది ఇదే. ప్రతిఒక్కరూ మనల్ని జడ్జ్ చేస్తారు. నేను గతంలో చెప్పినట్లు దేవాలయాలకు, కుంభమేళాలకు వెళ్తే దాని అర్థం భాజపాలో చేరతానని కాదు. విదేశాల్లో ఉన్న సమయంలో దేశం విలువ నాకు తెలిసింది. అందరి కంటే నేను ఇప్పుడు భారత్‌ను, భారతీయ సంస్కృతిని ఎక్కువగా గౌరవిస్తున్నాను" అని అన్నారు. ఈ చిన్న ప్రశ్నకు ఇంత కఠినంగా జవాబివ్వాలా అని కొందరు విమర్శించారు. దీంతో తాజాగా ఆమె క్షమాపణలు చెప్పారు.

"నా సమాధానం మీకు కఠినంగా అనిపిస్తే నన్ను క్షమించండి. మీ ప్రశ్న చూసి అసహనానికి గురయ్యాను. నేను విదేశాల్లో ఉంటున్నందుకు నా పిల్లలు భారతీయతను మర్చిపోకూడదు కదా..! అందుకే వారికి దేశ గొప్పతనం తెలియాలని దేవాలయాలకు తీసుకెళ్తాను. దురదృష్టవశాత్తూ నేను ఈ విషయంలో ప్రతిసారీ విమర్శలు ఎదుర్కొంటున్నాను. దీన్ని రాజకీయం చేస్తున్నారు. అందుకే అలా మాట్లాడాను. మీరంటే నాకు ఎప్పుడూ గౌరవమే" అని ఆ అభిమానికి వివరణ ఇచ్చారు.

గతంలోనూ ప్రీతి జింటా తన రాజకీయ రంగ ప్రవేశం గురించి ప్రస్తావించిన విషయం తెలిసిందే. తనకు అలాంటి ఉద్దేశం లేదన్నారు. గతంలో తనకు కొన్ని రాజకీయ పార్టీలు టికెట్, రాజ్యసభ సీటు ఆఫర్ చేశాయని తెలిపారు. తాను మర్యాదపూర్వకంగా వాటిని తిరస్కరించినట్లు చెప్పారు. ఆ రంగంపై తనకు అసలు ఆసక్తి లేదన్నారు.



## పరిణీతి ముగించింది

'అమర్‌సింగ్ చమ్కీలా'తో గతేడాది నెట్‌ఫ్లిక్స్ వేదికగా సినీప్రియులను అలరించిన బాలీవుడ్ నటి పరిణీతి చోప్రా. ఇప్పుడామె మరోసారి ఓటీటీ వేదికగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సిరీస్‌ను నిర్మాత సిద్ధార్థ్ పి.మల్హోత్రా గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ సిరీస్ చిత్రీకరణ పూర్తయినట్లు తెలుపుతూ సామాజిక మాధ్యమాల వేదికగా ఓ పోస్టును పంచుకుంది సిరీస్‌బృందం. మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో రెన్సిల్ డి. సిల్వా తెరకెక్కిస్తున్న ఈ సిరీస్‌లో సోనీ రజ్దాన్, జెన్నిఫర్ వింగెట్, హర్లీన్ సేథి, తాహిర్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ సిరీస్ పేరును త్వరలో వెల్లడించనున్నట్లు సిరీస్ వర్గాలు తెలిపాయి.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com